జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 311 | హైదరాబాద్, సెప్టెంబరు 01 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక


ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523


# నేటి నుండి బడులు...

హైదరాబాద్,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గురుకులాలు మినహా మిగతా పాఠశాలల్లో బుధవారం నుంచి ప్రత్యక్ష బోధన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై అడ్వొకేట్ జనరల్‌తో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు చర్చించారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సవరణలు చేస్తూ నేటి నుంచే తరగతులు ప్రారంభించాలని నిర్ణయించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం గురుకుల విద్యాలయాలు మినహాయించి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో కేజీ నుంచి పీజీ వరకు,



అంగన్ వాడీ మొదలు అన్ని పాఠశాలల్లో గతంలో నిర్ణయించిన మాదిరిగానే హోబుధవారం నుంచే ప్రత్యక్ష బోధన ప్రారంభించాలని నిర్ణయించారు. గురుకులాల్లో మాత్రం హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాన్ని వాయిదా వేశారు. విద్యార్థులు ప్రత్యక్ష తరగతులకు కచ్చితంగా హాజరు కావాలని బలవంతపెట్టొద్దని ఆదేశిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పూర్తిగా ప్రత్యక్ష తరగతులు నిర్వహించాలా? లేక ఆన్‌లైన్‌లో కొనసాగించాలా? అనే స్వేచ్ఛ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పాఠశాలకు విద్యార్థులను పంపించాలి, కానీ అక్కడ ఏమైనా జరిగితే తమ బాధ్యత కాదని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి ఒప్పంద పత్రాలు తీసుకుంటున్న నేపథ్యంలో దానిపై కూడా విద్యాశాఖ అధికారులు చర్చించారు. అలాంటి హామీపత్రాలకు ఎలాంటి చట్ట బద్ధత ఉండదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రత్యక్ష బోధన నిర్వహించే విద్యాసంస్థలు ఎలాంటి నిబంధనలు అనుసరించాలనే దానిపై వారం రోజుల్లో పూర్తి స్థాయి విధివిధానాలు ఖరారు చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో పాటించాల్సిన కొవిడ్ నిబంధనలపై గతంలోనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం కేసీఆర్



హైదరాబాద్,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చాలారోజుల తర్వాత హస్తిన పర్యటనకు వెళ్లనున్నారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు దేశ రాజధాని ఢిల్లీలో ఆయన పర్యటించనున్నారు. సెప్టెంబరు 1న మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్తారు. 2వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు ఢిల్లీ వసంత్‌విహార్ మెట్రోస్టేషన్ సమీపంలోని 1300 గజాల స్థలంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇతర నేతలు పాల్గొంటారు. ఆ రోజు రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న కేసీఆర్ మూడో తేదీన తిరిగి హైదరాబాద్‌కు రానున్నారు. ఈ పర్యటనలో అనుమతి లభిస్తే రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది.



## విద్యార్థులను బలవంతం చేయొద్దు:హైకోర్టు

హైదరాబాద్,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: విద్యా సంస్థల్లో ప్రత్యక్ష బోధనపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. గురుకులాలు, విద్యాసంస్థల్లో వసతిగృహాలు తెరవద్దని ఆదేశించింది. గురుకులాలు, హాస్టళ్లలో వసతులపై నివేదిక ఇవ్వాలని కోరింది. "రాష్ట్రంలో కొవిడ్ తీవ్రత ఇంకా కొనసాగుతోంది. ప్రత్యక్ష బోధనకు రావాలని విద్యార్థులను బలవంతం చేయొద్దు. ప్రత్యక్ష తరగతులకు హాజరుకాని విద్యార్థులపై చర్యలు తీసుకోవద్దు. ఆన్‌లైన్ లేదా ప్రత్యక్ష బోధనపై విద్యా సంస్థలే నిర్ణయించుకోవచ్చు. ప్రత్యక్ష బోధన నిర్వహించే పాఠశాలలకు వారంలోగా మార్గదర్శకాలు జారీ చేయాలి" విద్యాశాఖను ఆదేశించింది.

## తాలిబన్లతో భారత్ చర్చలు

దోహా,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: భారత్‌తో మంచి సంబంధాలను కోరుకుంటున్నట్టు ఇదివరకే ప్రకటించిన తాలిబన్లు ఖతార్‌లో భారత రాయబారి దీపక్ మిత్తల్‌తో సమావేశమయ్యారు. తాలిబన్ల వైపు నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు దోహాలోని భారత రాయబార కార్యాలయంలో ఈ సమావేశం జరిగినట్టు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో నిర్ధారించింది. తాలిబన్లతో భారత్ ప్రతినిధులు భేటీ కావడం ఇదే తొలిసారి. దోహాలోని తాలిబన్ల రాజకీయ కార్యాలయం అధిపతి షేర్ మహ్మద్ అబ్బాస్ స్టానీజాయి భారత రాయబార కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా అఫ్గానిస్థాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని సురక్షితంగా వెనక్కి రప్పించడంతో పాటు భారత్‌కు రావాలని కోరుకుంటున్న మైనార్టీల తరలింపు అంశంపై ప్రధానంగా చర్చించారు. కాబుల్‌లో ఉగ్ర ఘటనలపై ఆందోళన వ్యక్తంచేసిన భారత రాయబారి దీపక్ మిత్తల్.. అఫ్గాన్ భూభాగం నుంచి భారత వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రవాదానికి తావులేకుండా చూడాలని సూచించారు. ఈ సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవడంపై తాలిబన్ ప్రతినిధి హామీ ఇచ్చినట్టు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

భారతీయుల తరలింపుపై కేంద్రం దృష్టి..

మరోవైపు, అఫ్గానిస్థాన్ విషయంలో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై కేంద్రం దృష్టిపెట్టింది. అమెరికా బలగాలు అఫ్గాన్‌ను పూర్తిగా వీడిన దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రధాని మోదీ అత్యున్నత స్థాయి బృందం ఏర్పాటు చేశారు. ఈ బృందంలో కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సభ్యులుగా ఉన్నారు. అఫ్గాన్ నుంచి భారతీయులు, మైనార్టీలను తీసుకొచ్చే అంశంపై కేంద్రం ప్రధానంగా దృష్టిపెట్టింది.

## ఒకే ఈవెంట్‌లో రెండు మెడల్స్.. ఓవరాల్ పతకాల్లో కొత్త హిస్టరీ



టోక్యో,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: టోక్యో పారాలింపిక్స్‌లో మన అథ్లెట్లు పతకాల పంట పండిస్తున్నారు. మంగళవారం ఉదయం 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్1 విభాగంలో షూటర్ సింగ్‌రాజ్ అధానా కాంస్య పతకం సాధించగా.. మధ్యాహ్నం తర్వాత ఒకే ఈవెంట్‌లో ఇద్దరు అథ్లెట్స్ పతకాలు గెలిచారు. మెన్స్ కేటగిరీలో టీ63 హైజంప్ ఈవెంట్‌లో మన అథ్లెట్స్ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మరియప్పన్ తంగవేలు సిల్వర్, శరద్ కుమార్ బ్రాండ్ మెడల్ సొంతం చేసుకున్నారు.రియో పారాలింపిక్స్‌లో హైజంప్‌లో బంగారు పతకంగా గెలిచిన మరియప్పన్ తంగవేలు ఈ సారి కూడా తీవ్రంగా ప్రయత్నించి మిస్ అయ్యాడు. టోక్యో పారాలింపిక్స్‌లో ఇవాళ జరిగిన (మిగతా 2లో..)

## తమిళనాడులో సెప్టెంబర్ 15 వరకు లాక్‌డౌన్

తమిళనాడు,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ఆగస్టు 31వ తేదీతో లాక్ డౌన్ ముగియనుంది. వైరస్ వ్యాప్తి కేసుల దృష్ట్యా లాక్‌డౌన్‌ను సెప్టెంబర్ 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. (మిగతా 2లో..)

## తీన్మార్ మల్లన్న కస్టడీ పిటిషన్ ను కొట్టేసిన కోర్టు



హైదరాబాద్,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌ను.. 7 రోజులు పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సికింద్రాబాద్ కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ పై కోర్టు విచారించింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న తరపు న్యాయవాది ఉమేష్ చంద్ర తన వాదనలు విన్పించారు. ఇప్పటికే ఈ కేసులో తీన్మార్ మల్లన్నతో పాటు.. 19 మంది సాక్షులను విచారించారని..ప్రత్యేకంగా విచారించాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అంతేకాదు..మల్లన్నను కస్టడీకి ఇస్తే లా అండ్ ఆర్డర్ సమస్య తెలెత్తే అవకాశం ఉందని.. ఆయనకు ఫ్యాన్స్ ఫాలోయింగ్ చాలా ఉందని గుర్తు చేశారు. పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన కోర్టు.. కస్టడీ పిటిషన్ ను తిరస్కరించింది.డబ్బుల కోసం ఓ వ్యక్తిని బెదిరించిన కేసులో అరెస్టైన తీన్మార్ మల్లన్నకు 14 రోజులు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు.

## తాలిబన్ల అమానుషం.. మృతదేహానికి తాడుకట్టి హెలికాప్టర్‌తో చక్కర్లు



కాబూల్,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: అఫ్ఘనిస్థాన్ గడ్డపై నుంచి అమెరికా ఇలా బయటపడిందో, లేదో తాలిబన్లు తమ విశ్వరూపం చూపించడం మొదలుపెట్టారు. తాలిబన్ల అరాచకానికి సంబంధించి తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో ఒకటి అఫ్ఘన్లను వణికిస్తోంది. అమెరికా వదిలి వెళ్లిన బ్లాక్ హాక్ హెలికాప్టర్ కాందహార్ మీదుగా ఎగురుతూ కనిపించింది. అందులో విశేషం ఏమీ లేకున్నా.. దానికి వేలాడుతున్న ఓ పొడవాటి తాడు ఓ వ్యక్తి మెడకు బిగించి ఉండడం వారి అరాచకానికి అద్దపడుతోంది. వేలాడుతున్న ఆ మృతదేహంతో చక్కర్లు కొడుతున్న వీడియోను పులువురు జర్నలిస్టులు ట్విట్టర్‌లో షేర్ చేశారు.

తొలుత ఆ వ్యక్తిని అత్యంత దారుణంగా చంపిన తాలిబన్లు ఆపై అమెరికా మిలటరీ హెలికాప్టర్‌కు ఆ మృతదేహాన్ని తాడుతో కట్టి కాందహార్ మొత్తం చక్కర్లు కొట్టారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోల్లో హెలికాప్టర్‌కు తాడుతో వేలాడుతున్న వ్యక్తి సజీవంగా ఉన్నాడా? లేక అది మృతదేహమా? అన్ని స్పష్టంగా కనిపించడం లేదు. అయితే, చంపేసిన వ్యక్తినే తాలిబన్లు ఇలా వేలాడదీస్తూ హెలికాప్టర్‌లో ప్రదర్శన ఇచ్చారని చెబుతున్నారు. తాలిబన్లది చెబుతున్న తాలిబ్ టైమ్స్ ట్విట్టర్ ఖాతా మాత్రం.. తమ ఎయిర్ ఎయిర్ ఫోర్స్.. ప్రస్తుతం ఇస్లామిక్ ఎమిరేట్స్ ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు కాందహార్ నగరం మీదుగా పెట్రోలింగ్ చేస్తున్నట్టు పేర్కొంది. అఫ్ఘనిస్థాన్‌లో అమెరికా గత నెలలోనే 7 బ్లాక్ హాక్ చాపర్లను అందించింది. ఇప్పటికే అఫ్ఘనిస్థాన్‌కు అందించిన వాటికి ఇవి అదనం. అఫ్ఘన్ నుంచి అమెరికా దళాలు మంగళవారం రాత్రి పూర్తిగా వైదొలగడానికి ముందు 73 విమానాలు, 27 హమ్వీస్, ఆయుధ సంపత్తి, ఇతర హైటెక్ డిఫెన్స్ పరికరాలను ధ్వంసం చేసినట్టు పేర్కొంది.


స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

## రాగులకు, ఊదాలకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వచ్చాక ప్రజల జీవితాల్లో చాలా మార్పులొచ్చాయి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మారాయి. రాగులు, సజ్జలు, జొన్నలు, ఊదలు వంటి ప్రొడక్ట్లకు డిమాండ్ క్రియేట్ అవుతోంది. ఒకప్పుడు ఇండియా నుంచి ఎగుమతయ్యే వ్యవసాయ ఉత్పత్తులు ఎవైనా ఉన్నాయంటే అవి బియ్యం, గోధుమలే. ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. చిరుధాన్యాల ఎగుమతులు పెరుగుతున్నాయి. కరోనా తర్వాత యూరప్, పశ్చిమాసియా, యూఎస్ నుంచి మన దగ్గర పండుతున్న చిరుధాన్యాలకు డిమాండ్ క్రియేట్ అవుతోంది. కేవలం చిరుధాన్యాలే కాదు, అస్సాంలో పండే రెడ్ రైస్, లెటెకు పండు (బర్మీస్ ద్రాక్ష), త్రిపురాలో దొరికే పనస, కాన్పూర్‌లో పండే నేరేడు, బగల్‌పురి మామిడి, కాశ్మీర్‌లో దొరికే మిశ్రీ పండు, హిమచల్‌ప్రదేశ్‌లో దొరికే యాపిల్స్..ఇలా 12 కొత్త రకం అగ్రీ ప్రొడక్ట్లు దేశం నుంచి మొదటిసారిగా ఎగుమతయ్యాయి. తాజాగా ఇప్పపువ్వును మొదటి సారిగా విదేశాలకు ఎగుమతి చేశాం. చిరు ధాన్యాల్లో ఫైబర్, విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. దీంతో ఆర్గానిక్‌గా దొరికే వ్యవసాయ ఉత్పత్తుల కోసం వెతుకుతున్నారు. తాజాగా డెన్మార్క్‌కు 4 వేల కేజీల రాగులు, ఊదలను ఈ ఏడాది మే లో ఎగుమతి చేయగలిగామంటే అర్థం చేసుకోవచ్చు యూరప్ దేశాలకు మన ప్రొడక్ట్లపై ఆసక్తి పెరుగుతోందని. ఆర్గానిక్ కావడం, హిమాలయ ప్రాంతాల్లో పండుతుండడం, పోషకాల విలువ ఎక్కువగా ఉండడం వంటి అంశాలు యూరొపియన్స్‌ను ఆకర్షిస్తున్నాయి. 'రాగిలో కాల్షియం ఎక్కువగా ఉ ంటుంది. ఊదల్లో ఐరన్ ఎక్కువ. హెల్త్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్న యురొపియన్లు ఇలాంటి ప్రొడక్ట్స్ కోసం చూస్తున్నారు. తాజాగా మాకొచ్చిన ఆర్డర్ల ప్రకారం, ఈ ఏడాది ఈ ప్రొడక్ట్లను 100 మెట్రిక్ టన్నుల వరకు ఎగుమతి చేయగలుగుతాం' అని హిమాలయాల్లో పండే చిరుధాన్యాలను ఎగుమతి చేస్తున్న జస్ట్ ఆర్గానిక్ కంపెనీ పేర్కొంది. ఈ ప్రొడక్ట్లన్నింటిలో ఒకటి కామన్ ఉంది అదే పోషకాలు ఎక్కువగా ఉండడం. యూరప్, పశ్చిమాసియా ప్రజలు ఈ ప్రొడక్ట్లకు ఆకర్షితులవ్వడానికి అదే కారణం. కొత్త ప్రొడక్ట్లను ఎగుమతి చేయడంపై ప్రభుత్వ సంస్థ అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఈడీఏ) పనిచేస్తోంది. 'బియ్యం ఎగుమతి చేయడంలో మనకు థాయ్‌లాండ్ , వియత్నాం నుంచి గట్టి పోటీ ఉంది. గొడ్డు మాంసం ఎగుమతి చేయడంలో బ్రెజిల్ నుంచి పోటీ ఉంది. కానీ, హిమాలయాల్లో పండే చిరుధాన్యాలు, నార్త్ ఈస్ట్‌లో దొరికే పనస లేదా చత్తీస్‌గడ్‌లో దొరికే ఇప్ప పువ్వు వంటి ప్రొడక్ట్లను ఎగుమతి చేయడంలో మనకు ఎటువంటి పోటీ లేదు' అని ఏపీఈడీఏ చైర్మన్ ఎం అంగముతు అన్నారు. ఎక్కువగా పోషకాలు ఉ ండే ఇలాంటి 100 కొత్త ప్రొడక్ట్లను ప్రమోట్ చేయడంపై దృష్టి పెట్టామని అన్నారు. అస్సాంలో కూడా లెటెకు పండు ఫేమస్. దీన్ని కొంత మంది ఎంటర్‌ప్రెన్యూర్లు బిజినెస్‌గా మార్చుకుంటున్నారు. విటమిన్ సీ ఎక్కువగా ఉండే ఈ పండ్లకు కరోనాతో డిమాండ్ మరింత పెరిగింది. ఏపీఈడీఏతో జట్టు కట్టి 1,500 కేజీల లెటెకు పండ్లను దుబాయ్‌కు ఎగుమతి చేశాడు.అస్సాం నుంచి బౌ ధాన్ (రెడ్ రైస్) కూడా తాజాగా మొదటి సారిగా ఎగుమతి చేయగలిగాం. బ్రహ్మపుత్ర లోయల్లో పండుతున్న రెడ్ రైస్‌ను 40 మెట్రిక్ టన్నుల మేర యూఎస్‌కు హర్యానాకు చెందిన ఎక్స్‌పోర్టర్ ఒకరు ఎగుమతి చేశారు. త్రిపురలో దొరికే పనస ఈ ఏడాది మే?జూన్ మధ్య 2.8 మెట్రిక్ టన్నుల మేర లండన్‌కు ఎక్స్‌పోర్ట్ అయ్యాయి. జీఐ ట్యాగ్ ఉన్న నాగాలాండ్ మిరప 200 కేజీల మేర లండన్‌కు ఎగుమతియ్యింది. తమిళనాడు నుంచి ఐదు రకాల మూలికలు, మెడికల్ ప్లాంట్లను ఎగుమతి చేశామని చైన్నైకి చెందిన జేసీ ఆర్గానిక్స్ పేర్కొంది. డయేరియా, డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి రోగాలకు ఈ మెడిసిన్స్‌ను వాడాతారని ఈ కంపెనీ చెబుతోంది. నేరేడు పండ్లు వంటివి తొందరగా పాడవుతాయని, వీటిని వీలున్నంత తొందరగా ఎగుమతి చేయాల్సి ఉంటుందని ఎక్స్‌పోర్టర్లు చెబుతున్నారు. కాన్పూర్‌లోని నేరేడు రైతులకు కేజీపై రూ. 35?40 దక్కుతాయి. అదే ఎక్స్‌పోర్టర్లు వీరికి కేజీకి రూ. 70 వరకు చెల్లించి తీసుకుంటున్నారు. లండన్‌లో కేజీ నేరేడు పండ్లపై రూ. 800 వరకు పొందుతున్నారు. ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు ఎక్కువగా ఉ ండడం వలనే ధరలు ఎక్కువగా ఉన్నాయని ఎక్స్‌పోర్టర్లు చెబుతున్నారు. ఈ ఏడాది జూన్?జులై మధ్య 5 వేల కేజీల నేరేడు పండ్లను లండన్‌కు ఎక్స్‌పోర్ట్ చేశామని, తర్వాతి సీజన్‌లో గ్రీస్, ఇటలీ మార్కెట్లకు ఎగుమతి చేస్తామని బడ్డీ ఓవర్‌సీస్ ఫౌండర్ కమల్‌దీప్ సింగ్ అన్నారు. లోకల్ మార్కెట్లలో కంటే 25 శాతం ఎక్కువ రేటుకే ఎక్స్‌పోర్టర్లు తమ నుంచి ప్రొడక్ట్లు కొంటున్నారని రైతులు చెబుతున్నారు. అంతే కాకుండా మూడో వంతు డబ్బులు ముందే చెల్లిస్తున్నారని లక్షణ్ అనే రైతు చెప్పారు. కొత్త ప్రొడక్ట్లను ఎగుమతి చేయగలుగుతుండడంతో రైతులు కూడా లాభపడుతున్నారు

## షర్మిల చెల్లని నాణమా..?

హైదరాబాద్, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:రాజకీయాలలో ఎవరైనా పార్టీలు పెట్టవచ్చు. ఎవరైనా జనంలోకి రావచ్చు. కానీ నెగ్గేవారు మాత్రం బహు తక్కువ. ఎందుకంటే ఏ కోటికో ఒకరో ఇద్దరినో ముఖ్యమంత్రి సీటు దక్కుతుంది. ఇదిలా ఉంటే తెలంగాణాకు తొలి మహిళా ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించాలని వైఎస్ షర్మిల భావించారు. అందుకే వెనకా ముందూ ఆలోచించకుండా ఆమె రంగంలోకి దిగారు. అన్న జగన్ మాటను కూడా ఈ విషయంలో పెడచెవిన పెట్టారని చెబుతారు. తెలంగాణాలో నాలుగు దశాబ్దాల హిస్టరీ ఉన్న టీడీపీకే ఇపుడు మంచినీళు ్ళ పుట్టడంలేదు. అలాంటిది వైఎస్ షర్మిల అక్కడ పార్టీని పెడతాను అంటే ఆశ్చర్యపోవడం అందరి వంతు అయింది.అయినా వైఎస్ షర్మిల ధైర్యం చేసి పార్టీ పెట్టేశారు. ఈ రోజుకూ ఆ పార్టీలో షర్మిల తప్ప పేరున్న మరో నాయకుడు లేడు. అంతదాక ఎందుకు సర్పంచ్ స్థాయి ఉన్న వారు కూడా ఆమె పార్టీలో చేరలేదు. ఇక వైఎస్ షర్మిలది ఈ విధంగా చూస్తే ఒంటరి పోరాటమే అయింది అంటున్నారు. ఆమె పార్టీ పేరుతో ఇప్పటికే చాలా ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టేసినట్టే కనపడుతోంది. ఇది చాలదు అన్నట్టుగా వైఎస్ షర్మిల సోషల్ మీడియాలో ప్రమోషన్ల కోసం భారీ ఎత్తున డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఇక పార్టీ ప్రకటన రోజునే ప్రధాన పేపర్లకు ఫ్రంట్ పేజీలో ప్రకటనలతో భారీ ఎత్తున కోట్లు కుమ్మరించేశారు.ఇవి కాక వైఎస్ షర్మిల అక్కడ సొంతంగా ఓ మీడియా ఛానెల్ ఏర్పాటు చేసుకునేందుకు రెడీ అవుతున్నారు. ఇక ఆమె చేతి చమురు ఎంత వదిలించుకున్నా కూడా నష్టమే తప్ప భవిష్యత్తులో ప్రయోజనం లేదు అన్నది కూడా ఉంది. వైఎస్ షర్మిల పార్టీని పెట్టాలి అనుకున్నపుడు కాంగ్రెస్ దీనావస్థలో ఉంది. బీజేపీ పలుకుబడి కూడా కొన్ని ప్రాంతాలకే పరిమితం. అయితే షర్మిల పార్టీ అని అనౌన్స్ చేశాక కాంగ్రెస్ బాగా జాగ్రత్తపడింది. రేవంత్ రెడ్డి వంటి ఫైర్ బ్రాండ్ ని తెచ్చి పీసీసీ చీఫ్ ని చేశారు. దాంతో కాంగ్రెస్ లో ఎక్కడలేని చైతన్యం వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు కూడా సర్దుకుపోయారు.

## కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో బాధ్యతలు నిర్వహించిన శానిటేషన్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు



హైదరాబాద్, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ -19 విపత్కర పరిస్థితుల్లో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన జి.హెచ్.యం.సి.సర్కిల్ 17లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ తో పాటు ఇద్దరు



ఎంటమాలజీ సిబ్బందికి సోమవారం తన కార్యలయంలో జి.హెచ్.యం.సి.సెంట్రల్ జోన్ కమిషనర్ ప్రావీణ్య ప్రశంసా పత్రాలు అందజేశారు. సర్కిల్ 17.లో పనిచేస్తున్న బి.అబ్బయ్య.గడ్డం రవి. సుమన్ కుమార్ తదితరులు కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా సేవలు అందించారు వారి సేవలను గుర్తించిన గవర్నర్ వీరిని ఇటీవల ప్రత్యేకంగా అభినందించారు. వీరికి ప్రావీణ్య ప్రశంసా పత్రాలు అందజేశారు. సర్కిల్ 17 ఎంటామాలజీ అసిస్టెంట్ బి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## బతుకుదెరువు కోసం వెళ్లి విగతజీవిగా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 31 సుజాతనగర్ :సుజాతనగర్ మండల పరిధిలోగల సింగభూపాలెం గ్రామ పంచాయతీ దూపాటి బాబు అనే వ్యక్తి బతుకుదెరువు నిమిత్తం ఖమ్మం లో ఉంటున్నారు ఆరోగ్యం బాగోలేక ఖమ్మం ఆస్పత్రిలో చేరాడు పరీక్షలు చేయగా కరోనా పాజిటివ్ అని తేలింది పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తీసుకెళ్లారు ఈరోజు తెల్లవారుజామున హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో బ్లాక్ ఫంగస్ తో చనిపోయారు దూపాటి బాబు వయస్సు 39 సంవత్సరాలు వీరి అంత్యక్రియలు కాసాని లక్ష్మి హెల్ప్ లైన్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లో లో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రా ల తిరుపతిరావు మండల కమిటీ సభ్యులు బానోతు లిక్కి నాగరాజు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వీరబాబు మండల సహాయ కార్యదర్శి శ్రీను మోదుగు తదితరులు పాల్గొన్నారు

## లో శెట్టి రాములు కి నివాళి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,,సుజాతనగర్ మండలం ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 31 సుజాతనగర్ : కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామ వాస్తవ్యులు సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు లోశెట్టి నాగార్జున తండ్రిగారైన లోశెట్టి రాములు మరణం చెందినారు.వారి భౌతికఖాయాని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



పసుపులేటి వీరబాబు, సుజాతనగర్ మండల ముస్లిం మైనారిటీ సెల్ చైర్మన్ అజ్మత్ పాషా(అజ్జు) జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్ళురి శ్రీనివాస్ వీరాపురం రామలక్ష్మణ్, మాసిన శ్రీకాంత్, గాజుల కృష్ణ తదితరులు పాల్గొన్నారులి

## దళిత,గిరిజనులు కోల్పోయిన భూముల కోసం కుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



దంతాలపల్లిఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మనార్టీ వర్గాల ప్రజలకు చెందిన అసైన్మెంట్ భూములను ఈ ప్రభుత్వం గుంజుకుంటున్నది అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగలు అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్,ఎల్ హెచ్ పి ఎస్,మాలమహానాడు సంఘాల ఆధ్వర్యంలో చలో దంతాలపల్లి కార్యక్రమంలో భాగంగా జరిగిన శాంతియుత సభలో వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పరిపాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బొడ్లాడ క్రాస్ రోడ్ లో దళిత, గిరిజన,బి సిలు సర్వే నంబర్ 552 /95 ,352 /28 లో గత 15 సంవత్సరాల క్రితం 40 మంది రెండుగంటల భూమిని కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకుంటే ఆ ఇండ్లను కేసీఆర్ ప్రభుత్వం కార్యాలయాల పేరుతో కూల్చివేయడం సరికాదన్నారు.అంతేకాకుండా రాష్ట్రంలో పల్లె పకృతి వనాలు, వైకుంఠధామం, హరితహారం పేరుతో దళిత ,గిరిజనుల భూములను దౌర్జన్యంగా గుంజు కోరుకుంటున్నారని,దళిత, గిరిజనుల భూములను గుంజు కుంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని పాతాళంలోకీ తొక్కేవేయడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిడత పల్లి వెంకన్న, ధర్మారపు వెంకన్న, పద్మ, సరిత, రజిత, రజిత, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో సెప్టెంబర్ 15 వరకు లాక్‌డౌన్

(మొదటి పేజీ తరువాయి)

5వ తేదీ నుంచి ఆదివారాల్లో అన్ని బీచ్‌లలో ఇకపై విజిటర్ల ప్రవేశంపై నిషేధం విధించారు. వీకెండ్స్ మూడురోజులు (శుక్ర, శని, ఆది) అన్ని ప్రార్థనాలయాలు మూసివేసే ప్రక్రియను కొనసాగిస్తారు.కేరళలో రోజుకు 30వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదవుతుండటంతో తమిళనాడు-కేరళ సరిహద్దు ప్రాంతాలైన కోయంబత్తూరు, కన్యాకుమారీ, తెన్ కాశీ, తేనీ జిల్లాల్లోని చెక్‌పోస్టులను కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కేరళ నుంచి వచ్చే ప్రజలకు కరోనా పరీక్షలు చేసిన తర్వాతనే అనుమతించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఒకే ఈవెంట్‌లో రెండు మెడల్స్.. ఓవరాల్ పతకాల్లో కొత్త హిస్టరీ

(మొదటి పేజీ తరువాయి)

హైజంప్ టీ63 కేటగిరీ ఈవెంట్‌లో అమెరికా అథ్లెట్ శామ్ గ్రెవ్, ఇండియన్ అథ్లెట్ మరియప్పన్ మధ్య హోరాహోరీ పోరు సాగింది. ఇద్దరూ 1.86 మీటర్ల మార్క్‌ను క్లియర్ చేశాక గోల్డ్ మెడల్ కోసం ఫైట్ మొదలైంది. అయితే ఆ సమయంలో వర్షం కురవడంతో అథ్లెట్స్‌కు పరిస్థితి కొంచెం ఇబ్బందికరంగా మారింది. ఆ తర్వాత మూడు అటెంప్ట్‌లలోనూ 1.88 మీటర్ల ఎత్తును దూకడంలో మరియప్పన్ ఫెయిల్ అయ్యాడు. గ్రెవ్ మాత్రం చివరి రౌండ్‌లో ఆ ఎత్తును దూకేశాడు. గతంలో తను సెట్ చేసిన వరల్డ్ రికార్డ్ అయిన 1.90 మీటర్లను దాటి, ఇప్పుడు కొత్త రికార్డును క్రియేట్ చేశాడు. టోక్యో పారాలింపిక్స్ ఈవెంట్‌లో 1.91 మీటర్ల ఎత్తును దూకాడు గ్రెవ్. దీంతో ఒక్కసారిగా అసాధారణమైన స్పోర్టివ్ స్పిరిట్‌ను ప్రదర్శిస్తూ ఇండియన్ ప్లేయర్లు సహా ఒలింపిక్ స్టేడియం అంతా అమెరికన్ పారాలింపియన్‌ను అభినందిస్తూ కేరింతలు చేసింది. దీంతో గ్రెవ్ గోల్డ్ మెడల్ సొంతం చేసుకోగా, మన మరియప్పన్ సిల్వర్ గెలుచుకున్నాడు. శరద్ కుమార్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు. అయతే రియో పారాలింపిక్స్‌లో బ్రాంజ్ గెలిచిన వరుణ్ భాటి ఈ రోజు ఏడో స్థానానికి పరిమితమయ్యాడు.

ఓవరాల్‌గా సరికొత్త రికార్డు

పారాలింపిక్స్ చరిత్రలోనే తొలిసారి ఇండియాకు సరికొత్త రికార్డు దక్కింది. ఇప్పటి వరకు రియా పారాలింపిక్స్‌లో మనోళ్లు సాధించిన నాలుగు మెడల్స్ ఓవరాల్ హయ్యెస్ట్‌గా ఉండేది. అయితే ఈసారి ఏకంగా మొత్తం పతకాల సంఖ్య ఇప్పటికే పదికి చేరాయి. ఇవాళ వచ్చిన మూడు పతకాలతో కలిపి పారాలింపిక్స్ మెడల్స్ డబుల్ డిజిట్‌కు చేరాయి.



## తట్టి ఖానా చెక్ డ్యాం ను పరిశీలించిన ఇబ్రహీంపట్నం తహసిల్దార్, ఎంపీడీవో

ఇబ్రహీంపట్నం, ఆగష్టు 31ప్రజాపాలన ప్రతినిధి :గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో గోషాలకు వెళ్లే రోడ్డులో ఉన్న తట్టి ఖానా చెక్ డాం పొంగిపొరలి ప్రమాదపు అంచున తులతూగుతూ ఏ క్షణాన కట్ట తెగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాడు విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మహేష్ బాబు, సిబ్బందితో తట్టి ఖానా చెక్ డ్యాం వద్దకు వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. త్వరలోనే తట్టి ఖానా డ్యాముకు శాశ్వత పరిష్కారం జరిగేలా ప్రయత్నం చేస్తామని అధికారులు తెలిపారు.

## కరోన వాక్సిన్ ప్రతి ఒక్కరూ తప్పకుండా వేయించుకోవాలి వైద్యాధికారి డాక్టర్ వీరబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు ,ఆగస్టు 31 ,ప్రజా పాలన ,ప్రతినిధి, జూలూరుపాడు మండలం చింతల తండాలో మంగళవారం కోవిడ్ మొబైల్ వ్యాక్సిన్ వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ప్రారంభించారు, అనంతరం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు ,గ్రామాలలో మురికి కాలువలు లేకుండా చూసుకోవాలని ఇండ్ల వద్ద గాబు లలో నీరు నిల్వ ఉంచకూడదని ప్రతి ఒక్కరు చూసుకోవాలని ఆయన తెలిపారు ,జలుబు, దగ్గు ,జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ వైద్య అధికారులు సంప్రదించాలని ఆయన గ్రామ ప్రజలు కోరారు, కోవిడ్ వ్యాక్సిన్ పై ప్రజలు ఎలాంటి అపోహలు వద్దని ఆయన తెలిపారు ,ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకుండా దూరం దూరం పాటించాలని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించి చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ఆయన తెలిపారు ,ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు ,సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ,ఏఎన్ఎంలు ఝాన్సీ రాణి ,జీజా ,సుజాత ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా ములకలపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడిగా గరిగంటి కొమురయ్య నియామకం

బెల్లంపల్లి ఆగష్టు 31 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా ముదిరాజు మహాసభ అధ్యక్షులు గా పనిచేస్తున్న ములకలపల్లి వెంకటేశ్వర్లు (మందమర్రి) ముదిరాజును తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శిగా అలాగే మంచిర్యాల జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గా (మంచిర్యాల) గరిగంటి



కొమురయ్యను నియమించినట్లు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా,, బండ ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి డా,, చొప్పరి శంకరులు ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం నాడు వారి నియామక ఉత్తర్వులను విడుదల చేస్తూమంచిర్యాల జిల్లాలో ముదిరాజుల ఐక్యత కొరకు 2014 నుండిఅన్ని మండలాల లోని గ్రామ, గ్రామాలు తిరుగుతూ ముదిరాజు ల హక్కుల కొరకు, మరియు ప్రభుత్వం, మత్స్యకారుల అభివృద్ధి కొరకు చేస్తున్న పథకాలను వివరిస్తూ చైతన్య పరిచిన ముల్కలపల్లి వెంకటేశ్వర్ల శ్రమను అభినందించారు, జిల్లా అధ్యక్షునిగా చేసిన సేవలనుగుర్తించి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని వారన్నారు. వీరి నియామకం పట్ల మంచిర్యాల జిల్లాలోని ముదిరాజులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయిన ములకలపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు వారు ఇచ్చిన విధులను తుచ తప్పకుండా అమలు చేస్తూ రాష్ట్ర ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ మహాసభ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ములకలపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు డా,, బండ ప్రకాష్, కార్యదర్శి డా,, చొప్పరి శంకర్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నేడు పోల్కంపల్లి లో పోల్కమ్మ బోనాల వేడుకలు



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: మండలం పోల్కంపల్లి గ్రామంలో నేడు పోల్కమ్మ అమ్మవారి బోనాల వేడుకలు జరుగుతాయని పోల్కంపల్లి ఉపసర్పంచ్ జంగారెడ్డి తెలిపారు .ఈ వేడుకలకు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించి తన మొక్కులను తీర్చుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నామని తెలిపారు. ఈ బోనాల వేడుకలకు ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా మాస్కులు ధరించి ఆలయ కార్యవర్గానికి సహకరించాలని కోరడం జరిగింది.నేడు జరగబోయే రేణుక ఎల్లమ్మ బోనాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలంటున్న పోల్కంపల్లి ఉప సర్పంచ్ కొమ్మిడి జంగారెడ్డి

# సాంస్కృతిక సమ్మేళనాన్ని జయప్రదం చేయండి


వలిగొండ ఆగస్టు31 (ప్రజాపాలన ప్రతినిధి) ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 వ తేదీన వలిగొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సాంస్కృతిక సమ్మేళనంలో కవులు,కళాకారులు, రచయితలు,జానపద కళాకారులు, అభ్యుదయవాదులు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో ప్రజానాట్యమండలి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు గంటేపాక శివ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక వాగ్దానాలు ప్రజలకు, కవులకు, కళాకారులను ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన ఏడు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు చేసే పరిస్థితి లేదని విమర్శించారు. భారత సమాజ పరిణామ క్రమంలో, అనేక పోరాటాలలో జానపద వృత్తి మరియు అన్ని రకాల కళాకారుల పాత్ర చాలా కీలకమని కానీ నేటి బిజెపి మతోన్మాద ప్రభుత్వం అభ్యుదయ కళాకారులను తమ తప్పుడు విధానాలను తమ ఆట, పాటల ద్వారా, రచనల ద్వారా ఎండగడుతుంటే భరించలేని కేంద్ర ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలు చేస్తూ అనేక రకాలైన కేసులు బనాయిస్తూ భౌతికంగా లేకుండా చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా సాంస్కృతిక రంగ కళాకారులు,కవులు, రచయితలు తమ ఆట పాట రచనలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కళాకారులు చాలా కీలక భూమిక పోషించారు అని ఆనాడు కేసీఆర్ ప్రతి జానపద వృత్తి కళాకారులకు ఈనాటి కళాకారులకు ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రచారాలు ఉపయోగించుకుంటామని చెప్పి నేటికీ కళాకారులను ఆదుకునే పరిస్థితి లేదని ఆవేదన వెలిబుచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీని



అమలు చేయాలని నర్సింహ డిమాండ్ చేసినారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న నాటి జానపద కళాకారులు,కోలాటం, భజన, డబ్బు, వీధి నాటకాలు,పల్లె సుద్దులు అనేక రకాలైన కళాకారులను నాటి నేటి కలయికతో పాలకుల విధానాలపై ప్రజల సమస్యలపై రానున్న కాలంలో తీసుకోబోవు కార్య క్రమాలగురించి చర్చించ టానికి ఈ స్కాంకృత సమ్మెళనం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ తెలియజేసినారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజానాట్యమండలి మాజీ కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు అవ్వారి గోవర్దన్,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సిరిపంగి శ్రీరాములు,జిల్లా కార్యదర్శి దేశపాక రవి,జిల్లా ఆఫీస్ బేరర్స్ కందుల హన్మంతు, మేడి ముకుందా,మైలారం శివ తదితరులు పాల్గొన్నారు.



## లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా ఇనుగాల భీమారావు నియామకం



హుజురాబాద్,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి : లోక్ జనశక్తి పార్టీ ( ఎల్.జె.పి) తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన ఇనుగాల భీమారావును ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి పశుపతి కుమార్ పారస్ నియమించారు. ఈ మేరకు నియామాక ఉత్తర్వులను భీమారావు అందుకున్నారు. న్యాయవాది అయిన ఇనుగాల భీమారావు గత 2004 ఎన్నికల్లో లోక్ జనశక్తి అభ్యర్థిగా, 2014లో స్వతంత్ర అభ్యర్థిగా హుజురాబాద్ అసెంబ్లీ నుండి, నియోజక వర్గాల పునర్విభజనలో రద్దు అయిన కమలాపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. దివంగత రాంవిలాస్ పాశ్వాన్‌తో సన్నిహిత సంబంధాలు గల భీమారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకట్రాం ఎల్.జె.పి.కి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా, జాతీయ యువజన ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవులు నిర్వహించారు. 2009 నుండి 2014 వరకు కాంగ్రెస్‌లో ఉన్న భీమారావు 2016 నుండి తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భముగా భీమారావు మాట్లాడుతు ఎల్.జె.పిని విస్తృత పరిచే క్రమంలో భాగంగానే తనను తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లాలో పర్యటించి రామ్ విలాస్ పాశ్వాన్ అభిమానులందరిని ఒక్కతాటిపైకి తెచ్చి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కర దిశగా కృషి చేస్తానన్నారు. నమ్మకంతో తనకు బాధ్యతలను అప్పగించిన పశుపతి కుమార్ పారస్‌కు, పార్టీ పార్లమెంట్ సభ్యులు ప్రిన్స్‌రాజుకు, పార్టీ సీనియర్ నాయకులు రామ్‌జీ సింగ్‌కు సంజయ్ షరాఫ్‌కు, రాజీవ్ రంజన్‌కు, ఎన్వీస్ జోషఫ్‌కి ఈ సందర్భముగా భీమారావు కృతజ్ఞతలు తెలిపారు.

## మదిర సేవా సమితి దాతల సహకారంతో పేదలకు దుప్పట్లులు మాస్కులు పంపిణీ



మధిర ప్రజాపాలన ప్రతినిధీ 31: ఈ రోజు మదిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర పట్టణంలో రాజాజీ రోడ్డు నందు కీర్తిశేషులుశ్రీవెచ్చా పుల్లయ్య జ్ఞాపకార్థంవారి ధర్మపత్ని సత్యవతి మరియు కుమారులు కోడళు ్ళ, వెచ్చావీరభద్ర రావు, ఝాన్సీ , వెచ్చా రామకృష్ణ, లక్ష్మి, కుమార్తె అల్లుడు కొప్పు రాజు, రాధా దంపతుల చేతుల మీదుగా నిరుపేద కుటుంబాలకు మాస్కులుదుప్పట్లుపంపిణీ చేసినారుఈ కార్యక్రమంలో మనవళ్ళు, మనవరాళ్లు కార్తీక్, శ్రవణ్, షర్మిల, షంశిత, మరియు దాతలు మాట్లాడుతూ మదిర సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అందించడం మా కుటుంబానికి చాలా సంతోషమని తెలిపారు ఈ కార్యక్రమము మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు గారి ఆధ్వర్యంలో కోమటిడి శ్రీనివాసరావు, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి, యర్రా లక్ష్మణ్, కోమటి సుధాకర్, షేక్ జహంగీర్, బసవరాజు వాసుదేవరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు కిరాణాదాచేపల్లి రాము, దూపుకుంట్ల లక్ష్మీనారాయణ,గార్లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి బెల్లంపల్లి పట్టణ జేసీకి ఎలాంటి సంబంధం లేదు:అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్

బెల్లంపల్లి ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణ జేసీకి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఇక ముందు జేఏసీ సమావేశాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుపుకోవద్దని బెల్లంపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకంకటి శ్రీనివాస్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చీలుముల శంకర్ లు తెలిపారు.



మంగళవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంకటి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బెల్లంపల్లి లో అఖిలపక్షం కమిటీకి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఇకముందు. అఖిలపక్ష కమిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించ కూడదనివారు హెచ్చరించారు. బెల్లంపల్లిలో నిరుపేదలు ఎవరైనా ఇల్లు కట్టుకోవచ్చని ఎవరైనా అధికారులు అడ్డుకుంటే నిరుపేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి చిలుముల శంకర్, కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్,మునిసిపల్ కౌన్సిలర్ గుజ్జ రవి,మాజీ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్ , పట్టణ కార్యదర్శి జి .సమ్మన్న, సీనియర్ నాయకులు డి కే, రాజలింగు,మాజీ కౌన్సిలర్ ఎం.డి అఫ్జల్, రొద్ద తులసీదాస్ ,చింతపండు. శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎలుక ఆకాష్, ఎస్సీ సెల్ నియజకవర్గ అధ్యక్షుడు రేగుంట రాజలింగ్,ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ బండి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తోట మధు, గాదం శ్రీనివాస్, మొండి,గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ మునిరాజు కళ్యాణ మహెూత్సవం



మేడిపల్లి, ఆగస్టు31 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లోని శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ మునిరాజు కళ్యాణ మహెూత్సవమును ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణ మహెూత్సవానికి రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, మాజీ కార్పొరేటర్ మందుముళ్ళ పరమేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీరప్ప దేవాలయ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, రావుల బీరప్ప , రావుల జంగయ్య , షాగా రవి , షాగా శ్రీనివాస్, అందే ప్రభాకర్ , బడక ఆగయ్య, రావుల నాగయ్య, కౌడే యాదయ్య, వల్లూరి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు ఓ బి సి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పదకొండవ పిఆర్సి వేతనాలు చెల్లించాలి: సంకే రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ కార్యదర్శి



బెల్లంపల్లి ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారంగా వేతనాలు చెల్లించాలని సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకే రవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు బెల్లంపల్లి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కమిషనర్ గార్లను కలిసి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి వచ్చి నెలలు గడిచిపోతున్నదనీ ఇతర విభాగాల్లో అమలు జరుగుతున్నప్పటికీ మునిసిపాలిటీలలో అమలు జరగడం లేదనీ ఇప్పటికే కార్మికులు, కమిషనర్ కు చైర్మన్ కు, వైస్ చైర్మన్ కు కౌన్సిలర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందనీ, తెలంగాణ ప్రభుత్వం 11వ పి ఆర్ సి లో వేతనాలు నిర్ణయించిందికానీ మునిసిపాలిటీలో అమలు జరపడంలో ఆలస్యం జరుగుతున్నదనీ అన్నారు. దళితులకు దళిత బంధు అమలు జరుపుతున్న ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులల్లో నూటికి 90 శాతం దళితులే ఉన్న విషయాన్ని పాలకవర్గం గుర్తించాలని, పెరిగిన వేతనాలను వెంటనే అమలు జరపాలని కోరారు. చాలీచాలని జీతాలతో పని చేస్తున్నటువంటి కార్మికులు వారికి వచ్చే జీతంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారనీ. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయనీ అన్నారు. అనారోగ్య సమస్యలు వస్తే వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారనీ, వీరు పని చేయడం మూలంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ లోశుభ్రత, పరిశుభ్రత,కొనసాగుతున్నదనీ వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారంగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రపంచ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన వెంకటేశ్వర్లు



మంచిర్యల బ్యూరో, ఆగస్టు31, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలో నిసినిసి కి చెందినకొలిపాక. వెంకటేశ్వర్లు ఉజ్బెకిస్తాన్ దేశంలో అక్టోబర్ మొదటి వారంలో జరగనున్న పన్నెండవ ప్రపంచ స్థాయి బాడీబిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. వరంగల్ కు చెందిన వరల్డ్ బాడీ బిల్డర్ రామకృష్ణ శిక్షణలో వెంకటేశ్వర్లు ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం గమనార్హం. గతంలో వెంకటేశ్వర్లు మిస్టర్ తెలంగాణ టైటిల్ను నాలుగు సార్లు కైవసం చేసుకున్నాడు. అలాగే జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో తృతీయ స్థానం సాధించాడు. ఐతే ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయన స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తూ ముదస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోర్ సూపర్ మార్కెట్లో కరోనా నిబంధనలు ఉల్లంఘన



వికారాబాద్ బ్యూరో 31 ఆగస్ట్ ప్రజాపాలన : సూపర్ మార్కెట్ అంటేనే జనం ఎగబడుతారు. వినియోగదారులను కట్టడి చేయాల్సిన ఆవశ్యకత ఉంటుంది. కరోనా సెకండ్ వేవ్ లో ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. కరోనా థర్డ్ వేవ్ కూడా తన ప్రభావాన్ని చూపనున్నదని పలువురు వైద్యనిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి సదాశివపేట ప్లధాన రహదారిలోని వెంకటేశ్వర కమాన్ సమీపంలో మోర్ సూపర్ మార్కెట్ ప్రారంభించారు. అన్ని వస్తువులు అందుబాటులో ఉండడంతో ఒక్కసారి జనం విరగబడ్డారు. మోర్ సూపర్ మార్కెట్లో వస్తువులను కొనుగోలు చేయడానికి కిక్కిరిసిన జనంతో నిండింది. సూపర్ మార్కెట్లో కొనుగోలుదారులు గుంపులు గుంపులుగా గుమిగూడడంతో కరోనా విజృంభించే అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే మోర్ సూపర్ మార్కెట్ ను పరిశీలించి కరోన నిబంధనలను ఉల్లంఘించిన షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 01,సెప్టెంబరు 2021


## నిజంగా ఉద్యోగులకు ' దళితుల బంధు" వేనా?

తెలంగాణ రాష్ట్రం లో హుజూరాబాద్ నియోజక వర్గం అపుడు తెలంగాణ రాకముందు, ఇపుడు వచ్చిన తర్వాత ఒక ప్రత్యేకం . హుజూరాబాద్ నియోజకవర్గం లో దళితుల అభివృద్ధి, అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దళిత బంధు" పథకం ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగానే హుజరాబాద్ నియోజకవర్గం లోని షెడ్యూల్డ్ క్యాస్ట్ కుటుంబాల అందరికీ ప్రతి కుటుంబానికి పది లక్షల రూపాయల వరకు సహాయమం అందజేస్తామని తెలిపింది. ఉద్యోగులకు ప్రాధాన్యతా క్రమంలో ఆఖరి వరుసలో ఇస్తామని ప్రకటించింది. పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎంతో ఆశతో ఉన్న ఉద్యోగుల తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పింఛన్, వికలాంగుల పింఛన్లు లను తెలంగాణా ప్రభుత్వం రద్దు చేసింది. దీని వలన ఉద్యోగులు ముఖ్యంగా దళితులు వారి తల్లిదండ్రులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. కనీసం సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన ఉద్యోగుల తల్లిదండ్రుల పట్ల ప్రభుత్వం కనికరం కూడా చూడలేకపోయింది. ఈ చర్య వలన సహజంగానే ప్రభుత్వం పట్ల ఉద్యోగులకు వారి తల్లిదండ్రులకు ఒక వ్యతిరేక భావం ఏర్పడేలా చేసింది . ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోయింది. ఉద్యోగులకు వారి తల్లిదండ్రులకు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక ఎలాంటి పథకాలు వర్తించవు అన్న భావన వారి కుటుంబాలలో నాటుకుపోయింది. దీనికితోడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు ఆలస్యంగా చెల్లించడం, కొన్ని బిల్లులు నెలల తరబడి పెండింగ్ లో ఉండి చెల్లించక పోవడం కూడా ఒక కారణం. రాష్ట్ర మాజీ వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఈటల రాజేందర్ గారు రాజీనామా చేసిన తర్వాత హుజురాబాదు నియోజకవర్గంలో అన్ని కుల సామాజిక వర్గాలతో, చివరకు దళితులు కానీ ఉద్యోగ సంఘాలతో సమావేశాలు నిర్వహించిన పాలకులు, ఇప్పటివరకు దళిత ఉద్యోగ, ఉపాధ్యాయ మేదావి వర్గాలతో సమావేశం నిర్వహించలేకపోవడం దళితులమీద వారికున్న అభిప్రాయం తెలిసిపోతుంది. హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత ఉద్యోగుల ఉపాధ్యాయులతో ఇప్పటి వరకు ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం అసలు దళితులనే పట్టించుకోకపోవడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుంది. హుజురాబాదు నియోజకవర్గంలోని ఉద్యోగ ఉపాధ్యాయ మేధావి వర్గాలను సైతం పక్కనపెట్టి అసలు దళితులకు ఏమి సమస్యలు లేవు అన్నట్టు వారిని పట్టించుకోకపోవడం జరుగుతుంది. పాలకులు కూడా ఒకరిద్దరు దళిత నాయకులు నుండి అభిప్రాయాలు తెలుసుకోవడం వారు అంతా సవ్యంగానే ఉన్నదనే మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం వలన కూడా అంతా సవ్యంగానే ఉన్నది అనే అభిప్రాయం తో దళిత ఉద్యోగ ఉపాధ్యాయులను పక్కన పెట్టి ఉండవచ్చు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రభుత్వానికి అనుకూలంగా లేవని విషయము పాలకవర్గం తెలుసుకోవడం చాలా అవసరం. ఉద్యోగ ఉపాధ్యాయులను పక్కన పెట్టి దళిత బంధు ఇచ్చినంత మాత్రాన పరిస్తితులు చక్కబడుతాయి అనేది కూడా వాస్తవం కాకపోవచ్చు. అలాంటప్పుడు, వ్యతిరేకంగా ఉన్న పరిస్తితులకు పరిష్కారం వెదికి వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నం చేయకుండా, కేవలం ఇపుడు అధికారం లో ఉన్న దళిత పాలకులను నమ్మడమే అసలు లోపం. ఈ నియోజక వర్గం లో దళిత నాయకులు దళిత ప్రజలకు అందుబాటులో ఉండకుండా, అసలు దళితుల సమస్యలను పట్టించుకోకపోవడం దళితులపైననే పెత్తనం చెలాయించడం కూడా వ్యతిరేకతకు దారి తీసింది. నియోజకవర్గంలోని దళితులకు సమాచారం ఇస్తూ దళిత బంధు పథకాన్ని ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా చేయడం చాలా అవసరం. ఎందుకంటే ఇక్కడ జరిగే దళిత బంధు అమలు ప్రక్రియ సక్సెస్ రేటు, ఫెయిల్యూర్ రేటు రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితబంధు అమలు జరగబోయే కుటుంబాలపై ప్రభావం చూపనున్నాయి. 'పేరుకు దళిత బందు" పథకం అయినా ఉద్యోగ ఉపాధ్యాయ మేధావి వర్గాలను సంప్రదించకుండా, దళితులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పథకం కొనసాగించడం కూడా అనుమానాలకు దారితీస్తుంది. దళిత బంధు పథకం ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు చివరి నిమిషంలో ఆఖరి వరుసలో ఉద్యోగులకు కూడా ఇస్తాము ఉపాధ్యాయులకు ఉద్యోగులకు సంతోషం కలిగించే విషయం అయినప్పటికీ, గత పరిస్తితుల దృష్ట్యా కొంత అనుమానాలకు దారితీస్తుంది. ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి పథకాలు వర్తించవు అనే భావన ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయుల మనసులలో నాటుకొని పోయింది. ఈ ఎన్నికల తరువాత దళిత బంధు ఉండదు అని కొంతమంది వ్యతిరేకిస్తున్నప్పటికి దానిని తిప్పికొట్టడానికి సరియైన నైతికబలం దళితులనుండి పాలకులు పొందలేకపోవడం దళితులమీద ఇంకా నిర్లక్ష్యం ఉన్నది అని చెప్పకనే చెప్పవచ్చు. దళిత బంధు పథకం విజయవంతం కావాలనుకున్నప్పుడు ఇప్పటికైనా దళితుల అభ్యున్నతి కోరుకునే పాలకులు ఉద్యోగ ఉపాధ్యాయ మేదావి వర్గాలతో సమావేశం నిర్వహించి దళిత బంధు పథకం పైన ఉన్న అనుమానాలు అపోహలు తొలగించాలి ఉద్యోగులకు కూడా అదరితో పాటే సమానంగా దళితబంధు వర్తింపచేయాలి. అపుడే పథకం విజయవంతం అయినట్టుగా భావించవచ్చు.

## మూడోసారి...!

కరోనా మూడోవేవ్ గురించిన అంచనాలు, విశ్లేషణలు ఎంతోకాలంగా ఉన్నవే. ఆ మహమ్మారి దాడి మూడోసారి తప్పదనీ, ఎప్పుడన్న విషయంలోనే అంచనాలు కాస్తంత తారుమారు కావచ్చునని కేంద్రప్రభుత్వ శాస్త్రీయ సలహాదారు కూడా ఈ మధ్యన అన్నారు. రెండవ విడత ఉధృతి, అది మిగల్చిన విషాదం అంతా ఇంతా కాదు కనుక, మహమ్మారి మూడో ఉధృతి గురించిన చర్చ తీవ్రంగానే సాగుతున్నది. ఇప్పుడున్నకంటే శక్తిమంతమైన ఉత్పరివర్తనం సెప్టెంబరులోగా సాధ్యపడితే దేశం మూడోవిడత ఉధృతిని ఎదుర్కోవాల్సి ఉంటుందనీ, అక్టోబర్, నవంబరు మాసాల్లో అది పతాకస్థాయికి చేరుతుందనీ ఐఐటీ కాన్పూర్ శాస్త్రవేత్త మహీంద్ర అగర్వాల్ అంటున్నారు. ఒకవేళ అటువంటిది జరిగినా రెండోవిడతతో పోల్చితే మూడోవిడత బలహీనమేనని కూడా ఆయన భరోసా ఇస్తున్నారు. కొత్త ఉత్పరివర్తనాలు మరో ఉధృతిని సృష్టించగలిగినా, చెన్నయ్‌వంటి 80శాతం ఇమ్యూనిటీ ఉన్న నగరాల్లో వేవ్‌కు ఎంతమాత్రం అవకాశం ఉండదని ఈ మధ్యనే మరో శాస్త్రవేత్త వ్యాఖ్యానించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడీఎం) ఏర్పాటు చేసిన కమిటీ ఒకటి సెప్టెంబరు%--%అక్టోబరు మాసాల్లో కరోనా భీకరదాడి తప్పదని తేల్చేయడమే కాక, పెద్దలతో పాటు పిల్లలకూ ఈ మారు ఇబ్బందులు తప్పవు కనుక వారిని కూడా దృష్టిలో పెట్టుకొని వైద్యపరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నది. ఎస్‌బీఐ పరిశోధన ఒకటి ఆగస్టు మధ్యలోనే కొవిడ్ పునరాగమనం మొదలై, సెప్టెంబరుకల్లా కేసులు పతాకస్థాయికి చేరుతాయని విశ్లేషించిన విషయమూ తెలిసిందే. వరుస ఉధృతులకు మొదటి మందు వాక్సినేషన్ మాత్రమే. టీకాతో పాటు యాంటీబాడీలు కూడా వ్యాధివ్యాప్తిని నిరోధించడానికి ఉపకరిస్తాయి కానీ, అవి ఆయా ప్రాంతాల్లో వేరువేరుగా ఉన్నట్టు సీరో సర్వేలు చెబుతున్నాయి. దేశంలో వాక్సినేషన్ కార్యక్రమం ఆశించినంత వేగంగా సాగనిమాట నిజమే అయినా, పద్దెనిమిది దాటిన పెద్దల జనాభాలో సగంమందికి కనీసం ఒకవిడత వాక్సిన్ అందించిన మైలురాయిని మొన్న గురువారం దాటింది. అలాగే ఒకేరోజు కోటి వాక్సిన్లు వేసిన రికార్డు కూడా ఆ మర్నాడు నమోదైంది. రోజుకు సగటున డెబ్బైలక్షలకు మించి టీకాలు ఇచ్చిన ఘనత కూడా గతవారం దేశం సాధించింది. జూలైవరకూ ఈ సంఖ్య ఇరవైముప్పై లక్షలు దాటని నేపథ్యంలో ఈ ఇది సంతోషించాల్సిన పరిణామమే. దేశంలో ఇప్పుడు 34శాతం జనాభాకు ఒక్కడోసు అందింది. ఇది ప్రపంచ సగటుకంటే ఒకశాతం ఎక్కువ. కానీ, రెండు డోసులూ అందుకున్నవారు పదిశాతం మాత్రమే కనుక, 26?శాతం ఉన్న ప్రపంచ సగటుతో పోల్చితే ఎంతో వెనుకబడి ఉన్నట్టు. రెండో డోసుకు ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే, వాక్సిన్ వేయించుకున్న ప్రతీ పదిమందిలో ముగ్గురికి మాత్రమే గరిష్ఠ రక్షణ దక్కడం సరికాదు. కొవిషీల్డ్ ఉత్పత్తి, సరఫరాల విషయంలో ప్రభుత్వం సరిగా అడుగులువేయకపోవడంతో రెండోడోసు కాలపరిమితిని బాగా పెంచాల్సి వచ్చిందన్న విమర్శలున్నాయి. ప్రతీ పది టీకాల్లో తొమ్మిది ఈ బ్రాండువే కనుక రెండోడోసు పూర్తయినవారి సంఖ్య దేశంలో చాలా తక్కువ. రోజుకు కోటిమందికి టీకావేయగలిగితే సంవత్సరాంతంలోగా దేశ జనాభా అంతటికీ రక్షణ అందించడం సాధ్యపడుతుంది. జనవరి 16న ఆరంభమైన ఈ బృహత్తర కార్యక్రమం ఆదిలో అనేక అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ క్రమంగా గాడినపడింది. తొలి పదికోట్ల డోసులకు 85రోజులు అవసరపడితే, మరో పదికోట్ల డోసులకు నలభైఐదురోజులు పట్టింది. అలాగే, యాభైకోట్లనుంచి అరవైకోట్లకు చేరడానికి ఇరవైరోజులే సరిపోయింది. చైనా తరువాత అత్యధిక టీకాలు వేసిన దేశంగా రికార్డున్నా, టీకా అందని జనాభా ఇంకా ఎక్కువే. యూపీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి కొన్ని రాష్ట్రాలు ఆగస్టు మాసంలో భారీ టార్గెట్లు పెట్టుకొని మరీ వాక్సిన్ వేశాయి. నవంబరు 30కల్లా రాష్ట్ర ప్రజలందరికీ వాక్సిన్ ఇచ్చేయాలని హిమాచల్ ప్రదేశ్ సంకల్పించింది. మూడోవేవ్ ముంచుకొస్తున్నదన్న హెచ్చరికలతో పాటుగానే, రోజుకు కోటిన్నరమందికి వాక్సిన్‌వేసే రోజులు రాబోతున్నాయన్న విశ్లేషణలు కాస్తంత ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

## ఆలోచన

నేస్తమా!
ఆలోచన ఎందుకొచ్చిందో వచ్చింది
ఆలోచనలు మానుకోకు...
అది వచ్చింది ప్రశ్నించడానికేమో?
ప్రశ్నించడం మానుకోకు...
ప్రశ్నించడం సమాధానానికేమో?
సమాధానం రాబట్టు...
సమాధానం మనసును
నిజంగ స్వంతన పరుస్తుంది.
నూతన ఆవిష్కారాలనిస్తుంది.
అందుకే ఆలోచించటం మానుకోకు



బంగారు వి బి ఆచార్యులు
9849579569

## తెలంగాణ లో ప్ర ప్రథమ గ్రంథాలయం 'శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం'

ఈ గ్రంథాలయం సెప్టెంబర్ 1, 1901 హైదరాబాదులోని రామ కోటి ప్రాంతంలో స్థాపించబడింది. దీని స్థాపనతో ప్రారంభమైన నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమం తెలంగాణా ప్రజలలో చైతన్య కలుగజేసి తెలుగు భాషా సంస్కృతుల పునరుజ్జీవనానికి అపారమైన కృషి జరిపింది. దీని స్థాపనకు విశేష కృషి చేసినవారు కొమర్రాజు లక్ష్మణరావు. వీరికి ఆర్థిక సహాయం అందిస్తూ ప్రోత్సాహమిచ్చినవారు నాయని వేంకట రంగారావు, రావిచెట్టు రంగారావు . అప్పటి పాల్వంచ రాజా పార్థసారధి అప్పారావు స్థాపన సభకు అధ్యక్షత వహించారు. ఆనాటి సభను అలంకరించిన పెద్దలలో మునగాల రాజా నాయని వెంకట రంగారావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, డా. ఎం.జి.నాయుడు, ఆదిపూడి సోమనాథరావు, శ్రీ మైలవరపు నరసింహశాస్త్రి, రావిచెట్టు రంగారావు, ఆదిరాజు వీరభద్రరావు, కొఠారు వెంకట్రావు నాయుడు పేర్కొనదగినవారు. ఈ సంస్థ ప్రథమ గౌరవ కార్యదర్శి రావిచెట్టు రంగారావు. వీరు 1910లో స్వర్గస్థులు కాగా, వీరి స్థానంలో కర్పూరం పార్థసారధి నాయుడు కార్యదర్శిగా గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించాలని సంకల్పించారు. రంగారావు గారి సతీమణి రావిచెట్టు లక్ష్మీ నరసమ్మ భాషా నిలయానికి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళం ప్రకటించారు. దానితో ఇప్పుడు సుల్తాన్‌బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం జరిగింది. 1915 లో ఆంధ్ర పితామహుడిగా ప్రసిద్ధిచెందిన మాడపాటి హనుమంతరావు పంతులు కార్యదర్శి పదవిని చేపట్టిన తర్వాత పాత ఇల్లు స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి దీక్ష వహించారు. నాయని వెంకట రంగారావు, కర్పూరం పార్థసారధి, నాంపల్లి గౌరీశంకర వర్మ, లాల్ జీ మేఘ్ జీ ల యొక్క ఆర్థిక సహాయంతో నూతన భవన నిర్మాణం జరిగింది. ఈ భవనానికి ప్రఖ్యాత విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి సెప్టెంబర్ 30, 1921 న ప్రారంభోత్సవం చేశారు. ఈ భాషా నిలయం జంట నగరాలకే కాక తెలంగాణ ప్రాంతపు ఆంధ్రులందరికీ కూడలి స్థలమైనది. ఉత్సవాలు, ప్రసంగాలు, సభలు, సమావేశాలు జరుపుకోవడానికి మంచి అవకాశం కలిగింది. చక్కని హాలులో సభలు జరిగేటప్పుడు స్త్రీలకు కొంతభాగం కేటాయించవలసి వచ్చేది. అందువలన హాలులో ఒక బాల్కనీ నిర్మించి మహిళలకు ప్రత్యేక వసతి కల్పించడం జరిగింది. శ్రీ కృష్ణదేవరాయలు జయంతి ఉత్సవంతో ప్రారంభించి క్రమేణా నన్నయ, తిక్కన, పోతన, వేమన మొదలైన మహాకవుల జయంతి ఉత్సవాలను ప్రతియేట జరుపుతూ ఉండేవారు. ప్రాచీన కవులే కాక కందుకూరి, గురజాడ, గిడుగు, కొమర్రాజు వంటి ఆధునిక భాషా సేవకుల జయంతులు, వర్ధంతులు కూడా జరుపసాగారు. ఆంధ్రదేశం నలుమూలల నుంచి వివిధ రంగాలలో నిష్ణాతులైన పండితులను, రచయితలను, కవులను ఆహ్వానించి, సన్మానాలు చేశారు. భాషా నిలయం స్థాపన జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో రజతోత్సవాలను 1927 ఫిబ్రవరి 16, 17, 18 లలో కావ్యకంఠ గణపతి శాస్త్రి అధ్యక్షతన జరిగాయి. అప్పటి గౌరవ కార్యదర్శి బూర్గుల రామకృష్ణారావు ప్రధాన పాత్ర పోషించి రజతోత్సవ సంచిక ప్రచురించారు. దీని స్వర్ణోత్సవాలు 1952 సెప్టెంబరు 1 నుండి మూడు రోజులపాటు వైభవంగా జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. అప్పటి ఆంధ్ర ప్రభుత్వ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. ఉత్సవాలలో భాగంగా ఆనాటి తెలంగాణలోని 114 గ్రంథాలయాల ప్రతినిధుల సమావేశం, స్త్రీల సభ, వైజ్ఞానిక సభ, సాహిత్య సభ, కవి సమ్మేళనం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ సంచికను ప్రచురించారు. భాషానిలయ వజ్రోత్సవాలు 1962 సంవత్సరంలో వైభవంగా జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగిన మూడు రోజుల ఉత్సవాలలో వివిధ సాహిత్య, సాంస్కృతిక విషయాలపై చర్చలు, గోష్ఠులు జరిగాయి.



వజ్రోత్సవ సంచికను ప్రచురించారు. భాషా నిలయపు అమృతోత్సవం 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేతృత్వంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో యావదాంధ్ర దేశం నుంచి వచ్చిన అనేకమంది రచయితలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు. శతాబ్ది ఉత్సవాలు 2002 సెప్టెంబర్ 16 న భాషా నిలయం ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ గ్రంథాలయంలో సుమారు 40,000 పైగా గ్రంథాలు, పత్రికలు సేకరించబడి సాహితీ ప్రియులకు ఉపకరిస్తున్నాయి. ఈ భాషా నిలయం నేటికీ సాహిత్య సభలూ, సమావేశాలు జరిపిస్తూ కవి సమ్మేళనాల్ని నిర్వహిస్తూ తెలుగు భాషాభివృద్ధి కోసం పాటుపడుతున్నది.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# ప్రారంభం సరే.. పరిశుభ్రతేదీ

## స్కావెంజర్లను తొలగించిన ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి స్కూల్స్ రీఓపెన్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. కొవిడ్ నిబంధనలతో క్లాసులు నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఏడాదిన్నరగా స్కూల్స్ ఓపెన్ చేయకపోవడంతో దుమ్మూదూళీతో పాటు చెట్లు, చేదారంతో నిండిన ఆవరణం, బూజు పట్టిన తరగతి గదులను శుభ్రం చేసేందుకు ఏ ఒక్క పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడం గమనార్హం. ఇలాంటి పరిస్థి తిల్లో అటెండర్లు, స్వీపర్లు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టేది ఎవరనే ప్రశ్నలు వస్తున్నాయి.. కానీ ప్రతి రోజు స్కూల్స్ క్లీనింగ్ చేయాలంటే గ్రామంలోని పారి శుధ్య పనులు పడకేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తికి ముందు 20 మందికి పైగా విద్యార్థులు, ఇద్దరు టీచర్లున్న ప్రతి పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో స్కావెంజర్లను ప్రభుత్వం నియమిం చింది. కరోనా వ్యాప్తి సమయంలో ఆ స్కావెంజర్లనువిద్యార్థులు స్కూల్స్ ప్రారంభిస్తే వెళ్లనున్నారు. వీరం దరికీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. అందుకోసం తగిన స్థాయిలో విద్యార్థులకు అనుగుణంగా సిబ్బందిని నియామించాల్సి ఉంది. సిబ్బందిని నియామించకుండా తరగతుల ప్రాక్టికల్గా ప్రారంభిస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వం, విద్యాశాఖాధికారులే వహించాల్సి ఉంటుంది.. ఇప్పుడు ప్రత్యేక్ష పద్ధతిలో క్లాసులు నిర్వహించే సమయంలో పరిశుభ్ర తపై జాగ్రత్తలు తీసుకునేందుకు సిబ్బంది లేకపోవడం విడ్డూరంగా ఉంది. స్కూల్స్ విద్యార్థులు వచ్చిన తర్వాత మాస్కులు ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. కానీ పలు స్కూల్స్ కనీసం వాష్ రూంలు శుభ్రం చేసేందుకు రన్నింగ్ వాటర్ సరఫరా లేదు. పిల్లలు తాగేందుకు డ్రికింగ్ వాటర్ లేదు. తరగతి గదుల్లో ప్రతి రోజు శాని టైజేషన్ చేయాలి. విద్యార్థులు క్లాసులకు వెళ్తున్నప్పుడు శానిటైజర్ చేయాల్సి ఉంటుంది. వీటికి కావాల్సిన జాగ్రత్తలు తీసుకోకుండా తాత్కలిక జాగ్రత్తలతో తరగ తులు ప్రారంభించేందుకు ప్రభుత్వం, అధికారులు సిద్ధ పడుతున్నారు. కానీ విద్యార్థుల తల్లిదండ్రులు బడికి పంపించాలని



ఉన్నప్పటికీ వైరస్ వ్యాప్తితో పిల్లలు ఇబ్బందిపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

రావుల రాజేశం
కరీంనగర్,7780185674

## సెప్టెంబర్ 2న టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ.... మంత్రి సందేశం



బాలాపూర్: ఆగస్టు31 (ప్రజాపాలన ప్రతినిధి) నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సందేశం. తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఢిల్లీలో సెప్టెంబర్ 2న తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ జెండా ఆవిష్కరణ మేరకు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు దిశా నిర్దేశం ప్రకారం సెప్టెంబర్ 2 తేదీ స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ వారి వారి గ్రామాలలోని ప్రధాన కూడళ్ల, మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో ఆయా వార్డుల టి.ఆర్.ఎస్. పార్టీ కౌన్సిలర్లు,కార్పొరేటర్లు వారి వారి వార్డులలోని ప్రధాన కూడళ్లలో అంగ రంగ వైభవంగా టి.ఆర్.ఎస్. పార్టీ జెండా పండుగ జరపవలసినదిగా మంత్రి సబితా అన్నారు. కావున తామెల్లరూ మన కార్య నిర్వాహక అధ్యక్షుల వారి సూచన మేరకు కొవిడ్ నిబంధనలను తప్పక పాటిస్తూ టి.ఆర్.ఎస్. పార్టీ ప్రాభవాన్ని మరింత బలపరచాలని తద్వారా తెలంగాణా ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమ పథకాలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని తెలియచేయడమైనదిని అన్నారు. ప్రతి గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి కార్యకర్త, ప్రతి మహిళలకు సర్పంచ్, ఉప సర్పంచ్, ఏం.టి.సి, జెడ్ పి టి సి, కౌన్సిలర్, కార్పొరేటర్లు వారి వారి గ్రామాలలో వార్డులలో డివిజన్ లలో టి.ఆర్.ఎస్. పార్టీ జెండా పండుగ అత్యంత ఘనంగా జరపాలని అలాగే మండల స్థాయిలలో చైర్మన్లు,వైస్ చైర్మన్లు పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మునిసిపల్లో మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మహేశ్వరం నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే రాష్ట విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి టీఆర్ఎస్ శ్రేణులకు సందేశం ఇచ్చారు.

## మహిళా సాధికారత పై ఉద్యమిద్దాం

**మాచర్ల భారతి ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి**



మధిర ఆగస్టు31 (ప్రజాపాలన ప్రతినిధి) :అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం%ూఅఒఖ్ు% మధిర మండల మహాసభ స్థానిక బోడేపూడి భవన్ నందు జరిగింది ఈ మహా సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళా సాధికారత సాధన కోసం మహిళలందరూ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు దేశంలో రాష్ట్రంలో పెరుగుతున్న మతోన్మాద పోకడలు స్త్రీల స్వతంత్రం పై స్వేచ్ఛపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చి మహిళలపై వేధింపులకు కారణం అవుతుందని మహిళలపై బాలలపై వేధింపులకు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి అని అన్నారు మహిళలపై దాడులకు పాల్పడుతున్న వారిని సత్వరం శిక్షించేందుకు ఫాస్ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు మహిళలు ఆర్థిక స్వావలంబన ద్వారానే కుటుంబాలు చక్కదిద్ది పడతాయని అన్నారు మహిళలు విద్య ఉపాధి అవకాశాలు మహిళల గౌరవాన్ని పెంచుతాయని రాజకీయ రంగంలో మహిళల పాత్ర కీలకంగా పెరగాలని కోరారు 5వ జిల్లా అధ్యక్షులు బండి పద్మ గారు ఐద్వా జిల్లా అధ్యక్షులు లిబండి పద్మలి మాట్లాడుతూ మహిళా సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఐద్వా కి ఉందని అన్నారు గుర్తు చేశారు గ్రామీణ స్థాయి నుండి మహిళలు పడుతున్న పలురకాల సమస్యల పైన అధ్యయనం నిర్వహించి వాటి పరిష్కారానికి మహా సభల్లో తీర్మానం చేస్తున్నట్లు తెలిపారుమధిర నూతన ఐద్వా మండల కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులు లితేజావత్ వజ్రమ్మ ఎర్ర నాగుల రమణ మరియు ఉపాధ్యక్షులుగా వనమా లక్ష్మి వడి త్య రమణ శ్రీదేవి ధన లక్ష్మి హరిత అనంత దుర్గ భవాని మరియు 16 మంది తో నూతన కమిటీ ఎన్నిక అయింది.

## మడుపల్లి లో సిసి కెమెరాలు ఏర్పాటు



మధిర, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో పోలీసు వారి సూచనల మేరకు గ్రామ ప్రజలు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ రోజు మడుపల్లి మెయిన్ రోడ్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘ అధ్యక్యులు తొగరు ఓంకార్ కో ఆపరీటీవ్ సొసైటీ డైరెక్టర్ పుచ్చకాయల వెంకటనారాయణ అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి గ్రామ వాలంటీర్స్ ఇంచార్జ్ పొదిలి మురళి కృష్ణ గారు,బజ్జీల శ్రీను,నాగసాయి,బండి గోపి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న అన్ని గ్రామ పంచాయతీలలో గులాబీ జెండా పండుగ జరపాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారి మరియు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లవుడియా రాములు నాయక్ గారి సూచనల మేరకు జూలూరుపాడు మండలం లోని అన్ని గ్రామల్లో అన్ని గ్రామ పంచాయితీ వార్డు లో సెప్టెంబర్ 2న గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ అధ్యక్షులు చౌడ%శీ% నరసింహా రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు పార్టీ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయి అని దీనిలో భాగంగా సెప్టెంబర్ 2న అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగురవేయాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకట్ రెడ్డి గారు, ఎంపీపీ శ్రీమతి లావుడియా సోనీ గారు, వెంకన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, జూలూరుపాడు ఎంపీటీసీ పెండ్యాల రాజశేఖర్, సీనియర్ నాయకులు యాదళ్ల పల్లి వీరభద్రం, రామిశెట్టి నాగేశ్వరావు, బానోత్ ధర్మ నాయక్, తోట శ్రీను, ధరావత్ రాంబాబు, ఏ ఎం సి డైరెక్టర్ హలవత్ నరసింహారావు, బొజ్య తండ సర్పంచ్ లావుడియా కిషన్ లాల్,లేళ్ల గోపాల్ రెడ్డి, ధరావత్ లక్ష్మీనారాయణ, గుగులోత్ రాంబాబు, మైనార్టీ మండల నాయకులు ఎస్.కె మైబు, మాడుగుల నాగరాజు, బోడ బాబూలాల్, మాలోత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట బంజార గ్రామ పంచాయతీ పరిధిలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో సర్వే నెంబర్ల ప్రకారం. ప్రతి రైతు భూమిలో పంటల సర్వే వే చేసి వరి , పత్తి, మిరప, కందులు , మొదలైన పంటల ను, పరిశీలించి పంట నమోదు కార్యక్రమం చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి ఎస్ ప్రనూష గా రు మరియు గ్రామ రైతులు. ఆత్మ కమిటీ కొత్తగూడెం డివిజన్ డైరెక్టర్ గు గులోతు నెహ్రూ (శంకర్) సీతంపేట బంజర గ్రామ పంచాయతీ పీసా చట్టం కమిటీ. ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ నాయక్ (సంపు). వార్డు నెంబర్. భూక్యా లక్ష్మ రైతులు లావుడియా నాగేశ్వరరావు గూగులోతు భద్రు భూక్యా రమేష్. భూక్యా శోభన్. తదితరులు పాల్గొని ప్రతి ఒక్క రైతు మీ సర్వే నెంబర్ల ప్రకారంగా పంట నమోదు చేయించుకోనియెడల పంట దిగుబడి అమ్మే సమయంలో నమోదు చేసుకుని వారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది అని. ఏఈఓ ప్రనూష గారు తెలియజేసినారు

## ప్రారంభానికి సిద్ధమైన పాఠశాలలు అంగన్ వాడి కేంద్రాలు



నెల్లికుదురు ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలుబుధవారంతెరుచుకొనుటకు గ్రామపంచాయతీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో సిద్ధమయ్యాయి వావిలాలలో బోల్లేపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలేరు ఉప సర్పంచ్ షరీఫ్, చిన్న ముప్పారం సర్పంచ్ చీకటి ప్రవీణ్ గౌడ్, ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహాయంతో పాఠశాలలను , అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగాఉంచి కరోనా నిబంధనలను పాటిస్తూ.. పాఠశాలలోవిద్యార్థులు చేరడానికి సమాయత్తంచేసారు.

## ఏదుల కృష్ణా రెడ్డి రామ్ రెడ్డి కి ఆర్దిక సహాయం




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం ఉప్పర్ గూడ ప్రాథమిక సహకార సంఘం గ్రామ శేరిగూడ మండల ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా ఏదుల కృష్ణా రెడ్డి రామ్ రెడ్డి కి సహకార సంఘం నుండి ఆర్థిక సహాయం పాలకవర్గం అందజేశారు. రైతులకు సహకారాలను అందిస్తూ రైతులను ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కట్టుకునే విధానం గా ఉండాలని కోపరేటివ్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి ఇ అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన పాలకమండలి సభ్యులు పోరెడ్డి పాండురంగారెడ్డి, సుబ్బురి జంగయ్య, కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సీఈఓ బోస్ పల్లి గణేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక విద్యుత్ బిల్లుపై విచారణ చేయకుండా దౌర్జన్యంగా కనెక్షన్ తొలగిస్తున్న అధికారులు



మేడిపల్లి, ఆగస్టు31 (ప్రజాపాలన ప్రతినిధి) :అధిక విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు ఎన్నిసార్లు తల,నోరు మొత్తుకొని చెప్పిన ఉప్పల్ విద్యుత్ అధికారులు మాత్రం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులపై ఎలాంటి విచారణ చేయకుండా వచ్చిన బిల్లును కట్టాలి లేకపోతే విద్యుత్ కనెక్షన్ను కట్ చేస్తామని, దౌర్జన్యంగా ఇంటి విద్యుత్ కనెక్షన్ కట్ చేసి పోతున్నారు. ఈ మేరకు ఉప్పల్లో నివాసముండే ఎం శ్రావణి భర్త నవీన్ ఫ్లాట్ నెంబర్ 102 పుష్ప ఎంక్లేవ్ విజయపూర్ కాలనీ నివాసముంటున్నాడు. వీరికి ప్రతి నెల రు 1000/- వరకు విద్యుత్ బిల్లు వస్తుంది. అయితే జూలై మాసానికి విద్యుత్ బిల్లు రూ 9913/ తప్పుగా వచ్చింది. ఈ అధిక బిల్లు విషయాన్ని ఉప్పల్ విద్యుత్ ఏఈ మధురంజన్ లైన్ మెన్ అశోక్ కు ఫిర్యాదు చేశారు. వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించకుండా అధిక బిల్లును చెల్లించ మంటూ ఒత్తిడి చేస్తూ చెల్లించాల్సిన గడువు అయిపోయింది అంటూ దౌర్జన్యంగా విద్యుత్ కలెక్షన్ తొలగించి మనస్థాపానికి గురి చేశారంటూ ఆరోపించాడు. అధికంగా వచ్చిన విద్యుత్ బిల్లును నవీన్ రూ 9913/ పేటీఎం ద్వారా చెల్లించాడు. వినియోగదారుడు అధిక బిల్లుపై ఇచ్చిన ఫిర్యాదు పరిశీలించకుండా బిల్లు చెల్లించాలంటూ ఒత్తిడి చేసి కనెక్షన్ తొలగించిన ఏఈ మధురంజన్ లైన్మెన్ అశోక్ పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని శ్రావణి నవీన్ విద్యుత్ ఉన్నత అధికారులను కోరుతున్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర కు బయలుదేరిన బిజెపి మీర్ పేట్ శ్రేణులు



బాలాపూర్: ఆగస్టు 31, ప్రజాపాలన న్యూస్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రథసారథి అధ్యక్షులు కరీంనగర్ ఎం.పీ బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర 4 వ రోజున మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ్మా, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరాండం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్టంలో కుటుంబ పాలన రాకుండా అడ్డుకొనేంత కు ప్రజా సంగ్రామ యాత్రకు నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోడురి సోమేశ్వర్,మదు, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, కీసర హరినాథ్ రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి. భీమ్ రాజ్. పద్మ నరసింహ్మా యాదవ్. లీలా రవి నాయక్, మమత ప్రవీణ్, మోడల బాలకృష్ణ.. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుజాత గౌడ్, కార్యదర్శి అనిత నాయక్, యాదగిరి, నాగరాజు, నాగేష్, రమేష్ ముదిరాజ్,శ్యాంసుందర్, కార్తీక్, బుచ్చి రాములు, కాషిరం యాదవ్, గోలి శ్రీనివాస్రెడ్డి,జెడి కుమార్, జగన్, సాయి బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు మీర్ పేట్ కార్పొరేషన్ నుండి వివిధ మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు సుమారుగా 300 మంది మహా సంగ్రామం యాత్రకు బయలుదేరునారు. భారత్ మాతాకీ భారత్ మాత కి జై జై లు అన్ని నినాదాలతో బయలుదేరారు.

## మేయరు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



బాలాపూర్: ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ శివాలయంలో, వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ గోకులాష్టమి సందర్భంగా స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని వేణు గోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుష్టులను తుదిముంటిచి కలియుగాన్ని (లోకాన్ని) సన్మార్గంలో నడిపించడానికి భగవంతుడు ఎత్తిన అవతారమే శ్రీ కృష్ణ అవతారమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ కృష్ణ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి, ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



బాలాపూర్: ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: మీర్ పేట్ నగరపాలక సంస్థ లోని జనప్రియ మహానగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జనప్రియ మహానగర్ కాలనీవాసులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమికీ ముఖ్య అతిథులను మీర్ పేట్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, కీసర హరినాథ్ రెడ్డి, కీసర జమున కృష్ణా రెడ్డి. భీమ్ రాజ్. మీర్ పేట్ ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్, శ్యామ్ సుందర్, బొజ్జ పరమేష్, కార్తీక్ సాగర్, చెన్నారెడ్డి, మల్లేష్, నాగభూషణం, వీరేశం,అనిల్, పురుషోత్తం, రవీందర్ గౌడ్, ప్రభాకర్, శర్మ, శివనాగ, కుమారి,బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. జనప్రియ మహానగర్ కాలనీవాసులు వచ్చిన అతిథులకు శాలువాతో సన్మానించి సత్కరించారు.

## కవనసకిన వల్లభ పురస్కారం



వలిగొండ ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి; నాశబోయిన నరసింహ(నానకవి)కు కవనసకిన వల్లభ పురస్కారం మల్లినాథ సూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ వారు కవన సకినం ప్రక్రియలో శతాధిక కవితలు పూర్తి చేసినందుకు గాను కవి,రచయిత నాశబోయిన నరసింహ కు "కవనసకిన వల్లభ"అనే బిరుదును ప్రదానం చేశారు.మల్లినాథ సూరి కళా పీఠం అధ్యక్షుడు అమరకుల చక్రవర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ఏడు పాయల వనదుర్గా భవాని క్షేత్రంలో ఈ నెల 29,30 తేదీల్లో నాలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న కవుల మహామేళాలో నాశబోయిన నరసింహ(నానకవి)కు "కవన సకిన వల్లభ"అనే సాహితీ పురస్కారం (బిరుదు)ప్రదానం మరియు మెమెంటో,శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన నరసింహ ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పర్యవేక్షకుడుగా విధులు నిర్వహిస్తున్నారు.ప్రవృత్తి పరంగా సాహితీ రచనలు చేస్తూ రెండేళ్లుగా మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల తెలుగు కవివరా వాట్సాప్ సమూహం ద్వారా వంద కవితలు రాసినందుకు తనకు ఈ బిరుదు ప్రదానం చేసినట్లు చెప్పారు. ఆయన ఈ పురస్కారం అందుకోవడం పట్ల ఉమ్మడి రాష్ట్రాల సాహితీ మిత్రులు, వైద్యారోగ్య శాఖ సహోద్యోగులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తిమ్మాపూర్ వాగు వరదలో కొట్టుకుపోయిన నవ వధువు కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 31 ఆగస్ట్ ప్రజాపాలన :మర్పల్లి మండలం తిమ్మాపూర్ వాగు లో కొట్టుకుపోయిన ప్రవళిక కుటుంబాన్ని పరామర్శించామని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ రెడ్డిలతో కలిసి మృతురాలు ప్రవళిక కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మేడిపల్లి, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సాయి ఐశ్వర్య కాలనీలో అమ్మ యోగ ఆశ్రమం సొసైటీ వారి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ శారద ఈశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్ లతో పాటు ఇతర వ్యాధులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వనంపల్లి గోపాల్ రెడ్డి, కాలనీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంటు నిర్మాణాన్ని నిలిపివేయాలి



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో సర్వేనెంబర్ 212 ప్రభుత్వ భూమి మాసాబ్ చెరువు కట్ట కింద, పెద్ద ఎత్తున అపార్ట్మెంట్ నిర్మాణాలు చేపట్టడం వల్ల చెరువు కట్ట కింద ఎక్కువ లోతు తొవ్వడం వలన భవిష్యత్తులోచెరువు కట్టకు గండి పడి తెగిపోయి చెరువు కింద ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలు ఇందిరమ్మ కాలనీ, లక్ష్మి నగర్, సుందరయ్య కాలనీలు మునిగిపోయే ప్రమాదం ఉంది. కావున మంగళవారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ పరిశీలించి వెంటనే అధికారులు ఇచ్చిన పర్మిషన్ లను నిలిపివేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నరసింహ తుర్కయంజాల్ మున్సిపల్ బాధ్యులు డి. కిషన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్, హెచ్.యం.డి.ఏ మరియు సీడియంఏ లను కలుస్తామని దీని పర్యవసానంగా సంభవించే ప్రమాదాన్ని అధికారులకు వివరిస్తామని అన్నారు అప్పుడు కూడా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇ నరసింహ ,బి.శంకరయ్య,ఐ భాస్కర్, కె. సత్యనారాయణ టీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## వరద ప్రవాహంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యేలు



వికారాబాద్ బ్యూరో 31ఆగస్ట్ ప్రజాపాలన : మర్పల్లి మండలం తిమ్మాపూర్ వాగు వరద ప్రవాహంలో ఆదివారం గల్లంతైన కారు ఘటనలో మృతి చెందిన నవ వధువు ప్రవళిక కుటుంబ సభ్యులను మోమిన్ పేట్ మండల కేంద్రంలో మంగళవారం పరామర్శించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ప్రవళిక తల్లిదండ్రులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మర్పల్లి మండలం రావుల పల్లి గ్రామంలో ప్రాణాలు కాపాడుకున్న నవాజ్ రెడ్డిని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. నవాజ్ రెడ్డి సోదరి మృతి పట్ల తీవ్ర సంతాపం తెల్పారు. ఈ సంఘటనలో ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా, మరో బాలుడు శశాంక్ రెడ్డి ఆచూకీ తెలియక పోవటంతో వాగు పరివాహక ప్రాంతాల్లో ముమ్మరంగా గాలించాలని వికారాబాద్ ఎస్పీ కి ఆదేశించిన మంత్రి. వికారాబాద్ జిల్లా చేవెళ్ళ నియోజకవర్గము నవాబ్ పేట్ మండలం పుల్ మామిడి గ్రామ సమీపంలోని వాగు వద్ద మృతి చెందిన చాకలి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. భారీ వర్షానికి పుల్ మామిడి గ్రామంలో హనుమాన్ మందిరం సమీపంలో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులో కొట్టుకొని పోయి మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఎంపీ రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ లతో కలిసి పరామర్శించారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

**కార్పొరేటర్ రాజేశ్వరి అంజిరెడ్డి**



మేడిపల్లి, ఆగస్టు31(ప్రజాపాలన ప్రతినిధి) :అనారోగ్య పాలై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి పేర్కొన్నారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ నివాసి బి.పావని, బి.విష్ణు వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 1,50,000 రూపాయల చెక్కును వాకిటి శ్రీకాంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించారు.మంజూరైన చెక్కును కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి డివిజన్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు.

## బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్ణయం

బాలాపూర్: ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గతంలో జరిగిన విధంగానే ఈ సంవత్సరం బాలాపూర్ గణేష్ ఉత్సవాలతో పాటు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ అట్టహాసంగా జరుగుతాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న గణేష్ మండపంలో వేదపండితులతో గజనాధుని విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటుకు గతంలో జరిగిన విధంగానే జరుపుటకు ఉత్సవ కమిటీ వారు నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , జిహెచ్ఎంసి మేయర్, కమిషనర్, లకు గణేష్ ప్రతిష్ట, అదేవిధంగా నిమార్జనం లను సాఫీగా జరగాలని గత వారం వారికి వివరించినమని అన్నారు. గుర్రం చెరువు కట్ట పై నిర్మాణ పనులు తొందరగా పూర్తి కావాలని, గణేష్ ఉత్సాహాలకు సహకరించాలని ప్రతి ఒక్కరిని కోరారు. రోడ్డు కు ఇరువైపులా చెత్తను తొలగించి శుభ్రం చేయవలసిందిని సంబంధిత అధికారులను కమిటీ సభ్యులు కోరారని చెప్పారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయం ముందు గణేష్ ఉత్సవ కమిటీ మండపం దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. ఆ గణనాథునీ సెప్టెంబర్ 5వ తారీఖున తీసుకురావడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులందరి సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, గణేష్ ఉత్సవాలు.... లడ్డు వేలం గతంలో జరిగిన విధంగానే అట్టహాసంగా జరుగుతాయని పేర్కొన్నారు.

## వరదల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం: చేవెళ్ళ ఎంపి జి.రంజిత్ రెడ్డి




వికారాబాద్ బ్యూరో 31 ఆగస్ట్ ప్రజాపాలన : ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షపు వంర్దర్లో కొట్టుకొనిపోయి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశామని చేవెళ్ళ ఎంపి జి.రంజిత్ రెడ్డి అన్నారు. వికారాబాద్, చేవెళ్ల నియోజక వర్గాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకొని మృతి చెందిన బాధిత కుటుంబాల నివాసానికి మంగళవారం ఉదయం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ లతో కలిసి వెళ్ళి పరామర్శించారు. ఇలాంటి సంఘటనలు జరగటం చాలా బాధాకరమని మీకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు 95 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

మర్పల్లి మండలం తిమ్మాపూర్, రావుల పల్లి వాగులో మృతి చెందిన నవ వధువు ప్రవళిక కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయలు, రావుల పల్లి గ్రామానికి చెందిన నవాజ్ రెడ్డికి 25 వేల రూపాయలు, మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామానికి చెందిన సామల వెంకటయ్య కుటుంబానికి రూ. 10వేలు, నవాబు పేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్ కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయంతో పాటు వారి కొడుకు చదువుకు సహాయం చేస్తానని ఎంపీ మాట ఇచ్చారు.

ప్రమాదం వివరాలు కుటుంబం సబ్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ రంజిత్ రెడ్డి జిల్లా ఎస్పీ కి, అధికారులకు పోన్ చేసి డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద ప్రభుత్వం పరంగా ఎలాంటి అవకాశం వున్న తప్పకుండా న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

## బోనకల్ మండలంలో సీఎల్పీ నేత భట్టి పర్యటన



బోనకల్లు ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క బుధవారం బోనకల్ మండల పరిధిలోని పలుగ్రామాల్లో పర్యటించున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు వెల్లడించారు. ఉదయం 10:30 గంటలకు ఖమ్మం క్యాంప్ కార్యాలయం నుండి బయలుదేరి బోనకల్ చేరుకొని వరుసగా రావినూతల,జానకిపురం, పెద్దబీరవల్లి,బ్రాహ్మణపల్లి,రాయన్నపేట,మోటమర్రి గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ నాయకులను వారి కుటుంబాలను పరామర్శిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ వివిద అనుబంధ సంఘాల నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎ.పి.24 డబ్ల్యూ 3317 బజాజ్ ఆటోను ఎత్తు కెల్లిన గుర్తు తెలియని దుండగులు

యాదాద్రి జిల్లా ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ఇంటి ముందు పార్క్ చేసిన 3 సీటెడ్ బజాజ్ ఆటోను దొంగిలించిన దుండగులు. మాటూరు గ్రామం మోటకొండూరు మండలం యాదాద్రి జిల్లాలో తమ ఇంటి ముందు నిలిపిన ఎ.పి.24 డబ్ల్యూ 3317 మూడు సీట్ల బజాజ్ ఆటోను గురుతు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వాహన యజమానురాలు తెలిపారు. మాటూరులో తమ ఇంటి ముందు పార్క్ చేసిన 3 సీటెడ్ బజాజ్ ఆటో రిజిస్ట్రేషన్ నంబరు ఎ.పి.24 డబ్ల్యూ 3317 పసుపు రంగు కల ఆటోను గురుతు తెలియని దుండగులు దొంగిలించినట్లు తెలిపారు. 3 సీటెడ్ బజాజ్ ఆటో రిజిస్ట్రేషన్ నంబరు ఎ.పి.24 డబ్ల్యూ 3317 కనిపించడం లేదని సమాచారం తెలుసుకున్న వెంటనే చుట్టూ ప్రక్కల గ్రామాలలో ఎంత వెతికించిన జాడ కనిపించలేదని వాహన యజమానురాలు తాల్క ఉష శ్రీ ప్రజాపాలన ప్రతినిధితో తెలిపారు. ఆటోకు సంబంధించిన పత్రాలతో పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వాహన యజమానురాలు తెలిపారు.

## తక్కెళ్ళపాడు గ్రామంలో వివాహిత హత్య



ఎరుపాలెం ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో వివాహిత హత్య.వివరాల్లోకి వెళితే ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రావూరి జమలయ్య కుమార్తె మరియమ్మ కు తక్కలపాడు కు చెందిన గట్టి గుండె ఏసోబు సంవత్సరంన్నర క్రితంవీరికి వివాహమైంది.ఈమె వయసు 30 సంవత్సరాలు.భర్త కి ఇది రెండో సంబంధం.మొదటి భార్యకు ఒక బాబు ఉన్నాడు ఆ బాబు కి ఎనిమిది సంవత్సరాలు.అయితే రాఖీ పండుగ సందర్భంగా భార్యాభర్తలిద్దరూ తక్కెళ్ళపాడు గ్రామానికి వచ్చారు.అదే రోజు రాత్రి ఆమె ఉరి వేసుకుంది.భర్తను వివరాలు అడిగితే తెల్లవారేసరికి ఉరివేసుకుని ఉంది అని చెప్పాడు.ట్రైనీ ఎస్ఐ వెంకటేష్ కథనం మేరకు విచారణ చేసి దర్యాప్తు చేస్తామన్నారు.వివరాలు ఇంకా తెలియరాలేదు.కార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ ఇక్బాల్,కానిస్టేబుల్ లో కృష్ణమోహన్ వెంకటేశ్వరరావు శ్రీనివాసు పాల్గొన్నారు.

## యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 31 ఆగస్ట్ ప్రజాపాలన :డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధారూర్ మండలం కుక్కింద గ్రామంలో గ్రామ సర్పంచ్ కారంజి వీరేశం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకం ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్తగా గుర్తింపు పొందిన మహనీయుడు అని కొనియాడారు. దళితుల పై అంటరాని తనాన్ని తొలిగించాలని ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్ సర్పంచ్ తొంట పరమేష్, విగ్రహ దాత పెద్ద కరీం, వార్డ్ మెంబర్ వెంకటయ్య, నర్సింలు, కొండాపూర్ కలాన్ గ్రామ పెద్ద కరణం రవీందర్రావు, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేరు కులస్తులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి




మేడిపల్లి, ఆగస్టు31 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా కష్టకాలంలో మేరు (దర్జీ) కులస్తులను ఆదుకొని మేరు ఫెడరేషన్ ఏర్పాటు, మేరు బంధు పథకం అమలు చేయుటకై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు దుర్గారావు ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం మేరు కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం మేరు కుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు సింగ్ విష్ణు మేరు మాట్లాడుతూ మహమ్మారి కరోనా కష్టకాలంలో వివాహాలు, పాఠశాలలు లేకపోవడంతో మేరు (దర్జీ) కులస్తుల జీవనం ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. మేరు కులస్తులను ఆదుకొని, మేరు ఫెడరేషన్ ఏర్పాటు, మేరు బంధు పథకం అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ మేరు కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రంగి కరుణాకర్ మేరు, ప్రధాన కార్యదర్శి కర్నే మల్లేష్ మేరు, ట్రెజరర్ ర్షపర్తి దేవేందర్ మేరు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

... ఎంప్యానెల్డ్ హాస్పటల్ డైరెక్టర్ పి.పి. బలరాం సూచన

మందమర్రి ఆగస్టు 31, ప్రజాపాలన : సింగరేణి కాలరీస్ కంపెనీ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు, విశ్రాంత సింగరేణియ్యులకు కార్పొరేట్ వైద్య చికిత్సలో జాప్యం చేయవద్దని డైరెక్టర్ పి. పి. ఎన్ బలరాం సూచించారు. ఆగస్టు 30 న సింగరేణి భవన్ లో ఎంప్యానెల్డ్ హాస్పటల్ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు చీఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఇందులో డైరెక్టర్ బలరాం సింగరేణి ఒప్పంద ఆసుపత్రులలో సింగరేణియ్యులకు వైద్య సేవలు అందించడంలో జాప్యం జరుగుతున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. అంతేకాకుండా విశ్రాంత కార్మికులకు జారీచేసిన మెడికల్ కార్డులపై నగదు రహిత చికిత్స అందించాలని పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. ఇకపోతే కోవిడ్-19.(కరోన వైరస్) కష్టకాలంలో అన్ని ఆసుపత్రులు సంస్థకు సహకారం అందించాలని దానిని అలాగే కొనసాగించాలని ఆదేశించినట్లు స్పష్టం చేశారు. అనంతరం జనరల్ మేనేజర్ కే సూర్యనారాయణ మాట్లాడుతూ సింగరేణిలో సంస్థలో విధులు నిర్వహించిన విశ్రాంత కార్మికులు వయస్సు పైబడి తమ ఆసుపత్రులకు వైద్యానికి వచ్చిన క్రమంలో అసౌకర్యానికి గురికాకుండా చూసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఇకనుండి వైద్య సాధుపాయం పొందే ఆసుపత్రుల ప్రతినిధుల ఫోన్ మొబైల్, నంబర్లు సింగరేణి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ సమాచారంతో వైద్య సేవలకు ఆస్పత్రులకు వెల్లే కార్మికుల కుటుంబాలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని చెప్పినట్టు వివరించారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల బిల్లులను త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని ఎంప్యానెల్డ్ హాస్పటల్ యాజమాన్యాలు పి.పి. దృష్టికి తీసుకువెళ్లరు. దీనికి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ స్పందిస్తూ కంపెనీ సూచించిన నమూనాలో బిల్లులు సకాలంలో పంపిస్తే జాప్యం కాకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇంకా ఇతరాత్రా ఇబ్బందులు ఉంటే నేరుగా తనతో మాట్లాడి పరిష్కరించుకోవచ్చని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రాజీనామా చేయాలి

కోడి సురేష్ బెల్లంపల్లి పట్టణ మాల మహానాడు అధ్యక్షుడు



బెల్లంపల్లి ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిది. : బెల్లంపల్లి నియోజకవర్గం అబివృద్ధి చెందాలంటే దళిత ఎమ్మెల్యే అయిన దుర్గం చిన్నయ్య ఎంటనే రాజీనామా చేయాలని బెల్లంపల్లి పట్టణ మాల మహానాడు అధ్యక్షులు కోడి సురేష్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక కాంటా చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి దళిత ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మృతి చెందిన నియోజకవర్గం కాని, రాజీనామా చేసిన నియోజకవర్గలే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తెరాస పార్టీ చేస్తుందని, హుజూరాబాద్ నియోజకవర్గం లో రెండు నామినేటెడ్ పదవులు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడం, ఒక ఎన్నికల డ్రామాగా అభివర్ణించారు. రాష్ట్రంలో త్యాగాలు చేసిన వాళ్లు ఎంతో మంది నాయకులు ఉండగా హుజూరాబాద్ కు అన్ని డబ్బులు అంత ప్రయారిటీ ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. దళిత బంధు నామినేటెడ్ పదవులు రాజీనామా చేసిన నియోజకవర్గాలకేనా అని ప్రశ్నించారు. దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు కింద దళిత నియోజకవర్గం అయినటువంటి బెల్లంపల్లి నియోజక వర్గాన్ని ఎంపిక చేయాలన్నారు. దళిత బంధు దళితులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం కాకుండా ఎన్నికల కోసం హుజురాబాద్ ను ఎంపిక చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. దళిత బంధు ఎన్నికల ముందే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, 125 అడుగుల డా. బి. ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ప్రతిష్టాపన, పేదప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇన్లు, ఇలా ఎన్నో హామీలు ఇచ్చారు వాటిని వెంటనే అమలు చేయాలని తెలంగాణ మాల మహానాడు తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబ్బని రాజనర్సు, నియోజకవర్గ అధ్యక్షుడు. ఎరుకల శ్రీనివాస్, పట్టణ ప్రధానకార్యదర్శి పీక లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు బండి స్వామి, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి సందీప్ మరియు సంఘం నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# పడగ నీడలో... పౌర భద్రత



చూస్తూ ఉండగానే పరిస్థితులు చకచకా మారడం, రోజురోజుకూ దిగజారడమంటే ఇదే. తాలిబన్లు ఒప్పుకోకపోయినా, అఫ్ఘానిస్తాన్ పరిణామాలపై అంతర్జాతీయ సమాజం ముక్తకంఠంతో ఈ మాటే అంటుంది. ఊహించని వేగంతో తాలిబన్లు కాబూల్‌ను కైవసం చేసుకున్నాక... విమానాశ్రయం వద్ద భీతావహ పరిస్థితులు చూశాక... ప్రపంచ దేశాలన్నిటికీ ఇప్పుడు అక్కడి తమ పౌరుల భద్రత ప్రధానమైంది. తమ వారందరినీ అఫ్గాన్ నుంచి సురక్షితంగా వెనక్కు తీసుకురావడం పెను సవాలైంది. గురువారం కాబూల్‌లో వరుస పేలుళ్ళు జరిగినట్టు తొలి వార్తలు. ప్రపంచం నివ్వెరపోయేలా పలువురు మరణించారు. అమెరికా నిర్ణయ వైఫల్యానికీ, అఫ్గాన్ సంక్షోభానికీ తాజా ఘటనలు దర్పణం. అమెరికన్ సైన్యం అఫ్గాన్‌కు ఇచ్చిన అపారమైన ఆయుధసంపత్తి తాలిబన్ల చేతిలోకి వెళ్ళింది. పదుల కొద్దీ తీవ్రవాద తండాలు జోరందుకున్నాయి. అదే ఇప్పుడు అందరిలో ఆందోళన. కాబూల్ విమానాశ్రయం వద్ద గందరగోళం కొనసాగుతోంది. వేలమంది అఫ్గాన్లు దేశం నుంచి ఎలాగైనా బయటపడాలని చూస్తున్నారు. విమానాశ్రయం గేటు బయట వందల మంది తిండీ తిప్పలకు కష్టపడుతూ, భరించలేని వాసన మధ్య రోజుల కొద్దీ వేచి ఉన్నారు. కానీ, తాలిబన్లు మాత్రం విమానాశ్రయానికి వెళ్ళే దోవల్లో నిర్బంధం సాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లోనూ విదేశీ శరణార్థులకూ భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. అదే సమయంలో మన దేశ అంతర్గత భద్రత సైతం కీలకమని గుర్తించింది. ఇక్కడ తాత్కాలిక ఆశ్రయం పొందాలనుకుంటున్న శరణార్థులు పాత వీసాల బదులు కొత్త ఇ%--%వీసాలు తీసుకోవాలని కేంద్రం జాగ్రత్తపడింది. ఇప్పటికే, కాబూల్ విమానాశ్రయం వద్ద 'ఐఎస్ఐఎస్' తీవ్రవాద దాడుల ముప్పు పొంచి ఉందని 4 దేశాలు హెచ్చరించాయి. వ్యక్తిగతంగా చెబితే తప్ప విమానాశ్రయానికి రావద్దంటూ బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాలు అక్కడి తమ పౌరులను అప్రమత్తం చేశాయి. అందుకు తగ్గట్టే, ఎయిర్‌పోర్ట్ వెలుపల తాజా పేలుళ్ళ జరగడం గమనార్హం. పొరుగు దేశంలోని ఈ పరిస్థితులు, అంతర్జాతీయంగా మారుతున్న సంబంధాల నేపథ్యంలో భారత ప్రభుత్వం గురువారం జరిపిన అఖిలపక్ష సమావేశం కీలకమైంది. అఖిలపక్షంలో మొత్తం 31 రాజకీయ పార్టీల నుంచి 37 మంది రాజకీయ నేతలు హాజరయ్యారు. ప్రభుత్వం తాజా పరిస్థితినీ, దేశం తీసుకుంటున్న చర్యలనూ ప్రతినిధులకు వివరించింది. వారి సందేహాలు తీర్చే ప్రయత్నమూ చేసింది. అయితే, పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుండడంతో, వేచిచూస్తూ ఆచితూచి అడుగేయాలన్న ప్రభుత్వ వైఖరినే అధికార, విపక్షాలన్నీ సమర్థించాయి. దాదాపు మూడున్నర గంటల పాటు జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కొత్తగా బయటకొచ్చిన సంగతేమీ లేకపోవచ్చు. కానీ, దేశ రక్షణ, అఫ్గాన్‌లోని మన పౌరుల భద్రత, మన విదేశాంగ విధానంపై పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కతాటి పైకి రావాల్సిన అవసరాన్నీ, సందర్భాన్నీ ఈ సమావేశం మళ్ళీ నిరూపించింది. వీలైనంత వేగంగా భారతీయులందరినీ కాబూల్ నుంచి వెనక్కి తీసుకురావడమే ఇప్పుడు మన ముందున్న మొదటి ప్రాధాన్యం. విదేశాంగ మంత్రి ఆ మాటే స్పష్టం చేశారు. నిజానికి, 'ఆపరేషన్ దేవీశక్తి' కింద కేంద్రం ఇప్పటికి 6 విమానాలను నడిపింది. చాలామంది భారతీయుల్ని వెనక్కి తేగలిగాం. కానీ తాలిబన్లు అనుమతించకపోవడంతో, భారత్‌కు రాలేక ఆగిపోయిన 140 మంది అఫ్గాన్ సిక్కుల లాంటి చాలామంది ఇంకా అఫ్గాన్‌లోనే ఉండిపోయారు. ముందు చెప్పినట్టే ఆగస్టు 31 కల్లా సైన్య ఉపసంహరణ పూర్తి చేస్తామని అమెరికా మాట. తాజా పేలుళ్ళతో ఎలాంటి మార్పులు వస్తాయో చెప్పలేం. ప్రస్తుతం అఫ్గాన్‌లో స్థిరమైన కొత్త ప్రభుత్వమంటూ ఏదీ లేదు. తాలిబన్ల సర్కారు ఏర్పాటుకు సైతం పంజ్‌షీర్ లోయ లాంటి ప్రాంతాల నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. ప్రభుత్వ ఏర్పాటులో వాటా కోరుతున్నవారూ ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఎవరితో, ఎలా చర్చలు జరపాలనే గందరగోళం నెలకొంది. అందుకే, అఖిలపక్షంలోనూ తాలిబన్లతో చర్చలపై వేచిచూసే వైఖరినే కేంద్రం పునరుద్ఘాటించింది. తెర వెనుక చర్చలు, మాటలెలా ఉన్నా అమెరికాతో పాటు రష్యా, బ్రిటన్ తదితర అనేక దేశాలు అఫ్గాన్‌పై ఇప్పటికైతే వేచిచూసే విధానాన్నే అనుసరిస్తున్నాయి. చైనా, పాకిస్తాన్ లాంటివి తాలిబన్లతో చర్చలకు తలుపులు తెరిచాయి. ఇది మనకు ఇబ్బందే. నిన్నటి దాకా మనకు సన్నిహితులైన రష్యా, ఇరాన్ లాంటివి కూడా మన అమెరికన్ స్నేహంతో పెదముఖం పెడుతున్నాయి. తాలిబన్ల జోరుతో, చైనా అండతో పాక్ బలం పుంజుకుంటోంది. ఇప్పుడిక భారత్ జాగ్రత్తగా దౌత్యవిధానాన్ని తీర్చిదిద్దుకోవాలి. పొరుగుతో సఖ్యత పెంచుకొనే మార్గం చూడాలి. అగ్రరాజ్యాల చెలిమితో పాటు ఇదీ కీలకమని గ్రహించాలి. మరోపక్క తాలిబన్లు భారత్ సహా వివిధ దేశాల నుంచి సాయం కోరుతున్నారు. హక్కుల ఉల్లంఘనలేవీ జరగట్లేదంటూ పెద్దమనిషిలా కనిపించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. పేలుళ్ళ పాపం తీవ్రవాదుల పని అంటున్నారు. వాస్తవానికి, అఫ్గాన్‌లో మొత్తంగా మానవ హక్కులకే భంగం కలుగుతోందని ప్రత్యక్షసాక్షుల కథనం. దానికి తోడు ఇప్పుడీ పేలుళ్ళ బీభత్సం. ఇలాంటి చర్యలను భారత్ సహా ప్రపంచం ఖండించాలి. తక్షణ చర్యలపై దృష్టి పెట్టాలి. అమెరికా సైన్యాన్ని ఉపసంహరించాలని అనుకున్నప్పుడే, దోహాలో చర్చలు జరుగుతున్నప్పుడే ఐరాస శాంతి పరిరక్షక మిషన్‌ను ఆ ప్రక్రియలో భాగం చేసి ఉండాల్సింది. ఐరాస సహా అంతర్జాతీయ సమాజమంతా ఇలాంటి ఎన్నో జాగ్రత్తల్లో విఫలమైంది. ఆ తప్పుల ఫలితం ఇప్పుడు పేలుళ్ళ రూపంలో ప్రపంచాన్ని వెక్కిరిస్తోంది.

# నీరిచ్చినా... సాగు చేయలేం



ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం, జిల్లా అధికారులు నీరు సమృద్ధిగా ఉంది రెండవ పంటసాగు చేసుకోండి అని 6.5లక్షల ఎకరాలకు అనుమతి ఇచ్చారు. అయినా, రైతులు 1.20లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేశారు. .మిగిలిన అయిదు లక్షల ఎకరాలు నీరు ఉన్నా సాగుచేయకుండా ఖాళీగా ఉంచారు. కొన్ని గ్రామాల రైతులు మా చెరువుకు, మా గ్రామాలకు నీరు విడుదల చేయొద్దు, ,మాకు నీటితీరువా నుండి మినహాయింపు ఇవ్వండంటూ విజ్ఞాపన పత్రాలు అందజేశారు. సమస్య తీవ్రతకు ఇదొక మచ్చుతునక !

నెల్లూరు జిల్లా డెల్టా రైతులు ప్రభుత్వానికి విన్నపం !

ఏమిటీ వైపరీత్యం? సాగునీరు వద్దు బాబోరు అనేంతగా ఎందుకు బెంబేలెత్తారు?


ఈ ప్రశ్న అనేక అంశాలను ముందుకు తెస్తుంది. నేటి వ్యవసాయరంగ దుస్థితికి ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టాల ముందస్తు ప్రభావం, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ''ప్రతి ధాన్యంగింజ కూడా కొనుగోలు చేస్తాం, రైతులను ఆదుకుంటాం'' అనే ప్రకటనల డొల్లతనం. నెల్లూరు జిల్లాలో 6.5 లక్షల ఎకరాలకు సాగునీటినిస్తాం. సాగుచేసుకొండని ప్రభుత్వం ప్రకటిస్తే కేవలం 1.20లక్షల ఎకరాలనే సాగు చేసి మిగిలిన భూమినంతా ఖాళీగా పెట్టేశారు.

ఎందుకని ?

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకుల బృందం దగదర్తి మండలం, అనంతవరం, ఉలవపాళ్ళ, అల్లూరు మండల కేంద్రం, తలిమంచి, కొడవలూరు మండలం, వెంకన్నపాలెం, నెల్లూరు మండలం, పొట్టిపాలెం గ్రామాలలో రైతులవద్దకు వెళ్ళి ఎందుకు సాగు వదిలివేశారు అని పరిశీలన చేసాము. మద్ధతుధరలలో 60% మించి లేకపోవడం, తూకం 30%అదనం, డీజిల్ రేట్లు పెరగడంతో సాగుచేస్తే తీవ్రమైన నష్టాలు రావడంతో సాగును వదిలివేశామని బదులిచ్చారు.

నెల్లూరు జిల్లాలో సుమారు 12లక్షల ఎకరాలు సాగు అయితే అందులో 9లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టులు, చెరువుల కింద వరి సాగవుతుంది. భౌగోళికంగా నెల్లూరుకున్న ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్రం ఇతర ప్రాంతాలతో పంటల సీజన్‌లో వైవిధ్యం ఉన్నది. దేశమంతా సాగే ఖరీఫ్, రబీ సీజన్‌లు నెల్లూరు జిల్లాలో ఆలస్యంగా ప్రారంభం అవుతాయి. ఖరీఫ్ డిశంబరులో ప్రారంభం అవుతుంది, రబీ ఆగష్టులో ప్రారంభం అవుతుంది. నెల్లూరువారి భాషలో తొలికారుపంట, ఎడగారుపంట అని పిలుచుకుంటారు. డిశంబరులో ప్రారంభం అయ్యే తొలిగారు పంట జిల్లా అంతటా నీటిలభ్యతను బట్టి సాగు చేస్తారు, ఎడగారుపంట ప్రభుత్వం విడుదల చేసే నీటిలభ్యతను బట్టి, నీటిని విడుదల చేసినప్పుడే సాగుచేస్తారు. గత చరిత్ర అంతా 2వ పంటకు నీరు కావాలని రైతులు ఆందోళన చేసేవారు, సాగూ చేసేవారు. ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం, జిల్లా అధికారులు నీరు సమృద్ధిగా ఉంది, 2వ పంటసాగు చేసుకొండి అని 6.5లక్షల ఎకరాలకు అనుమతి ఇచ్చారు. కాని రైతులు 1.20లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేసారు. మిగిలిన 5లక్షల ఎకరాలు నీరు ఉన్నా సాగుచేయకుండా ఖాళీగా ఉంచారు. కొన్ని గ్రామాల రైతులు మా చెరువుకు, మా గ్రామాలకు నీరు విడుదల చేయవద్దు, మాకు నీటితీరువా నుండి మినహాయింపు ఇవ్వండి అని విజ్ఞాపన పత్రాలు అందించారు. ఇదీ తీవ్రత.

రైతులు తమ స్వీయ అనుభవంతో గత సంవత్సరం 2వ పంటలో వచ్చిన నష్టాలతో ఈ సంవత్సరం పంట సాగుచేయ కుండా ఖాళీగా ఉంచడమే మేలు అని నిర్ధారణకు వచ్చారు. గత సంవత్సరం 2వ పంట ఈ 6లక్షల ఎకరాలలోనూ సాగుచేశారు. ఎకరా సాగుకు ఖర్చు రూ. 38వేల నుండి 40వేలు అయ్యింది. దిగుబడి మాత్రం 2పుట్లు మాత్రవే అయినాయి. పుట్టి రూ. 9వేలు నుండి 10వేలకు మాత్రవే అమ్ముకోగలిగారు. రూ. 20వేలు మించి ఆదాయం రాలేదు. ఎకరానికి దాదాపు రూ. 20వేలు నష్టపోయిన రైతులు ఇప్పుడు నీరు ఇస్తామన్నా, ప్రభుత్వం సాగుచేయమని కోరుతున్నా సాగుకు నిరాకరించారు. సాధారణంగా 2వ పంట 3పుట్లు పండుతుంది. గత సంవత్సరం అధికవర్షాలు కారణంగా 1.5 నుండి 2 పుట్లు మాత్రవే పండింది. నెల్లూరు జిల్లాలో పుట్టి అంటే 850కిలోలు లేదా 11బస్తాలు (75కేజీలచొప్పున). గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన మద్ధతుధర పుట్టికి రూ. 16048/- .కానీ నెల్లూరు జిల్లాలో రైతుల వద్ద నుండి పుట్టి రూ. 9వేల నుండి 10వేల రూపాయలకు మాత్రవే కొనుగోలు చేసారు. తేమ ఎక్కువ ఉందని తూకాన్ని పుట్టికి 850 కేజీల స్థానే 1100కేజీలుగా తీసుకున్నారు. దానితో ధరలో వ్యత్యాసం, తూకంలో వ్యత్యాసం కారణంగా వాస్తవానికి పుట్టికి వీరికి రూ. 7650/- మాత్రమే ధర వచ్చింది. దీనితో పాటు అధికవర్షాలుకారణంగా, భూమి తేమగా ఉండడంతో డీజిల్‌రేట్లు పెరగడంవలన సాధారణంగా అయ్యే వరికోత మిషన్ ఖర్చు గంటకు ఎకరానికి రూ. 2500/- ది గతసంవత్సరం 7వేల నుండి 8వేలు దాకా అయ్యింది. ప్రతిధాన్యం గింజ కొంటామని ప్రకటించిన మన ముఖ్యమంత్రి మాటలు నెల్లూరు జిల్లాలో నీటి మూటలైనాయి. పుట్టి 850కేజీలు అయితే స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రిగారే 1050కేజీలు జిల్లాలో నిర్ణయించి మిల్లర్‌లకు వంత పాడారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు పెట్టామని చెప్పినా వాటి ఉనికే లేదు. పండిన ధాన్యాన్ని అమ్ముకోవడం నరకంతో సమానమయ్యింది. ఈ పరిస్థితులను అనుభవించిన రైతులు 2వ పంట సాగుచేసి తట్టుకోగలమనే ధైర్యం లేక సాగును వదిలివేశామని చెప్పారు. పొలాలన్నీ బీడులుగా మారిపోయాయి. మరోవైపు కేంద్రప్రభుత్వం రైతులకోసం అని తెచ్చిన ''వ్యవసాయచట్టాలు'' రైతులకూ ఎందుకూ కొరగాకపోగా మద్ధతుధరను ప్రక్కనబెట్టి కొనుగోలు చేయించడం అనుభవం అయ్యింది.



## మెగా యువహీరోల్లో ముందు చూపుతో ఆలోచిస్తున్నాడట!



మెగా అల్లుడు కళ్యాణ్ దేవ్ విజేత చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. తొలి సినిమాతో కళ్యాణ్ నటుడిగా పాస్ అయ్యారు. కమర్శియల్ గా సినిమా పెద్ద సక్సెస్ కానప్పటికీ కంటెంట్ హైలైట్ అయింది. కళ్యాణ్ లో నటుడు పరిణతి చెందాల్సి ఉందని క్రిటిక్స్ విశ్లేషించారు. ఆ తర్వాత సూపర్ మచ్చి అనే సినిమా ప్రారంభించారు. ఈ చిత్రం రిలీజ్ కు రెడీగా ఉన్నా..క్రైసిస్ వల్ల అంతకంతకు ఆలస్యమవుతోంది. మధ్యలో మరో సినిమా కమిట్ అయినా ఆ ప్రాజెక్ట్ రద్దయింది. ప్రస్తుతం కిన్నెరసాని అనే సినిమా చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇటీవలే టైటిల్ ప్రకటన వెలువడగా మంచి స్పందన లభించింది. ఇది డిఫరెంట్ జోనర్ సినిమాగా తెలుస్తోంది. ఇందులో కళ్యాణ్ పాత్ర రొటీన్ కు భిన్నంగా ఉంటుంది. వైవిధ్యమైన యూత్ ఫుల్ లవ్ స్టోరీలో ఆసక్తికర పాత్రలో కనిపిస్తాడట. ఒక రకంగా ఇది ప్రయోగాత్మక చిత్రంగానే కనిపిస్తుంది. థీమ్ ఆఫ్ కిన్నెరసాని ప్రమోషన్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. సస్పెన్స్ హారర్ క్రైమ్ థ్రిల్లర్ మిక్స్ డ్ తో ఆసక్తికరంగా కనిపిస్తోంది. నేపథ్య సంగీతం.. కళ్యాణ్ దేవ్ లుక్ ఫ్రెష్ ఫీల్ ని తీసుకొచ్చాయి. కిన్నెరసాని ఎంపికతో మెగా అల్లుడిలో కొత్త యాంగిల్ కూడా బయటపడింది. మెగా హీరోలందరి కంటె డిఫరెంట్ గా తనని తాను ప్రెజెంట్ చేసుకోవాలన్న తాపత్రయం అతడిలో కనిపిస్తోంది. ఇలాంటి కొత్తదనంతో స్పెషల్ జానర్ చిత్రాల్ని ఇప్పటివరకూ మెగా హీరోలెవ్వరూ చేయలేదు. కమర్శియల్ మాస్ ఇమేజ్ నేపథ్యం ఉన్న కథలనే మెగా యువ హీరోలంతా ఎంపిక చేసుకుంటున్నారు. కానీ కళ్యాణ్ సూపర్ మచ్చి లాంటి కమర్శియల్ కథాంశాలకు ఛాన్స్ ఇస్తూనే..మరోవైపు డిఫరెంట్ జానర్లను టచ్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. యంగ్ హీరో నిఖిల్.. శర్వానంద్ కెరీర్ ఆరంభంలోనే ప్రయోగాలతో సక్సెసయ్యారు. అదే బాటలో కళ్యాణ్ కంటెంట్ తోనే సక్సెస్ అవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. తనని ప్రేక్షకుల్లో బలంగా ప్రోజెక్ట్ చేయాలంటే స్క్రిప్ట్ లు చాలా కీలకం. కంటెంట్ ఉన్న స్క్రిప్టులతో యువహీరోలు రాణిస్తున్నారు కాబట్టి అదే పంథాలో వెళ్లాలనేది అతడి ఆలోచన. ఇప్పుడు ఇతర హీరోలతో పోల్చి చూస్తే.. కళ్యాణ్ దేవ్ ఆ విషయంలో ఇంకాస్త ముందుగానే మేల్కొని ప్లాన్ ని ఛేంజ్ చేశారట.

## 'శాకుంతలం' చేయటం వెనుక అసలు విషయాన్ని చెప్పిన సామ్





ఈ మధ్యన సామ్ అదే పనిగా వార్తల్లో నానుతోంది. ఇంతకాలం అయితే గ్లామర్ షోతోనో.. తన సినిమాలు.. షోలతోనో.. చైతూకు సంబంధించి విషయాలతోనో ఉండే ఆమె..అందుకు భిన్నంగా కొంతకాలంగా కొత్త తరహా వార్తల్లో ఆమె పేరు వినిపిస్తోంది. సోషల్ మీడియాలో 'అక్కినేని' ట్యాగ్ తొలగించి.. 'ఎస్'కే పరిమితం కావటం. ఎందుకిలా? అంటే అందుకు సూటి సమాధానం చెప్పని ఆమె వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అంతేనా.. కొన్ని వెబ్ సైట్లలో నాగచైతన్యతో రచ్చ నడుస్తోంది.. వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని.. విడిపోయినట్లుగా రాసేశాయి. అంతేనా.. ఒక అడుగు ముందుకు వేసి.. వివాహ బంధాన్ని 'భరణం'తో లెక్క తేల్చే పనిలో ఉన్నట్లుగా రాశాయి. సెలబ్రిటీల సంగతులంటేనే ఆసక్తి ఉంటుంది. అందునా స్టార్ స్టేటస్ ఉన్న సమంత లాంటి వారికి సంబంధించిన ఊహాగానాలు.. కొత్త తరహా సంగతుల మీద ఉండే ఆసక్తి అంతా ఇంతా కాదు. సాధారణంగా తమకుసంబంధం లేని అంశాల మీద అదే పనిగా ప్రచారం జరగటం.. చర్చ అంతకంతకూ ఎక్కువై రచ్చగా మారుతున్నప్పుడు కల్పించుకొని.. కొట్టిపారేస్తుంటారు. కానీ.. సామ్ మాత్రం ఆ పని చేయలేదు. తాజాగా ఒక ఆంగ్ల మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ.. సోషల్ మీడియా ఖాతాలో 'ఎస్' పేరును పెట్టుకోవటం వెనుక కారణం ఏమిటని అడిగితే.. తనకు చెప్పటం ఇష్టం లేదని తేల్చేసింది. విషయం ఏదైనా సరే తనకు స్పందించాలనిపిస్తేనే మాట్లాడతాను తప్పించి.. ఇప్పుడు మాట్లాడలేనని తేల్చింది. దీంతో.. సమ్ థింగ్ రాంగ్ అన్న మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే.. ఆమె నటిస్తున్న శాకుంతలం అందరిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రాజకుమారిగా నటించాలన్న తన కోరిక తీరుతుందని చెప్పింది. ఈ సినిమాను ఎంపిక చేసుకోవటానికి.. ఓకే చెప్పటానికి కారణం చెప్పేసింది. గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ మధ్యనే షూటింగ్ స్టార్ట్ కావటం తెలిసిందే. పురాణగాథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. తాను చిన్నప్పటి నుంచి డిస్నీ సినిమాల్ని చూస్తూ పెరిగానని.. వాటి ప్రభావం తనపై ఎక్కువని చెప్పింది. తనకు డిస్నీయానిమేటెడ్ పాత్రలు స్ఫూర్తి అని.. మనుషుల కంటే అవే భావోద్వేగాలు చక్కగా పలికిస్తాయని చెప్పిన ఆమె.. వాటి ప్రభావంతోనే ఇతిహాసాల్లో నటించాలన్న కోరిక మొదలైనట్లుచెప్పారు. రాజకుమారిగా కనిపించాలని అనుకునేదాన్నని..శాకుంతలంతో ఆ కోరిక తీరనుందని చెప్పింది. దీంతో.. శాకుంతలం ప్రాజెక్టుకు ఓకే చెప్పటానికి వెనుకున్న కారణం ఏమిటన్నది సమంత ఫుల్ క్లారిటీ ఇచ్చేసిందని చెప్పాలి.

## డేవిడ్ గా "గల్లీ రౌడీ" లో వైవా హర్ష!




జీ. నాగేశ్వర్ రెడ్డి దర్శకత్వం లో సందీప్ కిషన్ హీరోగా, నేహా శెట్టి హీరోయిన్ గా తెరకెక్కుతున్న తాజా చిత్రం గల్లీ రౌడీ. రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం లో వైవా హర్ష డేవిడ్ పాత్రలో నటిస్తున్నారు. డేవిడ్ విత్అవుట్ కోవిడ్ అంటూ తాజాగా చిత్ర యూనిట్ వైవా హర్ష కి సంబంధించిన క్యారెక్టర్ వీడియో ను విడుదల చేయడం జరిగింది. నేడు వైవా హర్ష పుట్టిన రోజు సందర్భంగా విడుదల అయిన వీడియో ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అందులో వైవా హర్ష తనదైన శైలి లో కామెడీ పండించారు. ఈ చిత్రాన్ని ఎంవీవీ సినిమాస్ పతాకంపై ఎంవివి సత్యనారాయణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి చౌరస్తా రామ్ సంగీతం అందిస్తున్నారు.

## ఎన్టీఆర్ తో విభేదాలపై క్లారిటీ ఇచ్చిన బండ్ల..!



హాస్యనటుడుగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన బండ్ల గణేష్.. తర్వాత రోజుల్లో భారీ బడ్జెట్ తో సినిమాలు నిర్మించే నిర్మాతగా ఎదిగారు. పరమేశ్వర ఆర్ట్స్ అనే పేరుతో ప్రొడక్షన్ హౌస్ ని ప్రారంభించి స్టార్ హీరోలతో సినిమాలు నిర్మించారు. రవితేజ - పవన్ కళ్యాణ్ - అల్లు అర్జున్ - రామ్ చరణ్ - ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలతో బండ్ల సినిమాలు తీశారు. బిజీ ప్రొడ్యూసర్ గా ఉన్న గణేష్.. 2015 లో 'టెంపర్' సినిమా తర్వాత మరో చిత్రాన్ని నిర్మించలేదు. ఆ సమయంలో ఎన్టీఆర్ తో బండ్ల గణేష్ కు ఏవో గొడవలు జరిగినట్లు అప్పట్లో కథనాలు పుట్టుకొచ్చాయి. హీరో సచిన్ జోషి సైతం ఓ సందర్భంలో మాట్లాడుతూ.. బండ్ల గణేష్ ను ఇంటి బయటే ఉంచి తనతో మాట్లాడాలని.. అతని కోసం కాదు నీ కోసం సినిమా చేస్తానని ఎన్టీఆర్ అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. దీంతో బండ్ల కు తారక్ తో విభేదాలు ఉన్నమాట నిజమే అందరూ అనుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన బండ్ల ఆ విషయంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. అది కేవలం మిస్ కమ్యూనికేషన్ వల్ల మాత్రమే జరిగిందని అన్నాడు. ఎంతో అన్యోన్యంగా ఉండే భార్యా భర్తల మధ్యలో అలాగే అన్నాచెల్లెళ్ల మధ్య లో కూడా విభేదాలు రావడం సహజమని.. అలాగే తనకు కూడా మిస్ కమ్యూనికేషన్ వల్ల ఒక చిన్న డిస్కషన్ జరిగిందని బండ్ల గణేష్ చెప్పాడు. అంతేకాని ఇద్దరి మధ్య మరే ఇతర గొడవలు ఏమీ లేవని బండ్ల వెల్లడించారు. ఏదేమైనా అప్పట్లో బండ్ల గణేష్ మీద ఎన్టీఆర్ కోపడ్డట్లు వచ్చిన వార్తల్లో ఎంతో కొంత నిజం ఉందనేది అర్థం అవుతోంది. ఇకపోతే 'టెంపర్' తర్వాత సినిమాలకు దూరమైన బండ్ల గణేష్.. రాజకీయాల్లో కూడా అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. 'సరిలేరు నీకెవ్వరు' చిత్రంతో మళ్ళీ సినిమాల్లోకి వచ్చిన బండ్ల.. ఇప్పుడు హీరోగా ఓ సినిమా చేస్తున్నాడు. ఇదే క్రమంలో ప్రొడ్యూసర్ గా కూడా బిజీ అవ్వాలని ప్లాన్ చేసుకుంటున్నారు.

## మాస్ మహారాజ్ ఫీస్ట్ అప్పుడు ఫిక్స్?




మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం పలు సాలిడ్ చిత్రాల షూట్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే వాటిలో ఆల్ మోస్ట్ కంప్లీట్ అయ్యిపోయిన చిత్రం "ఖిలాడి". లాస్ట్ మాస్ బ్లాక్ బస్టర్ చిత్రం "క్రాక్" తర్వాత వస్తున్న సినిమా ఇది కావడంతో భారీ అంచనాలు కూడా దీనిపై నెలకొన్నాయి. దర్శకుడు రమేష్ వర్మ ఈ చిత్రాన్ని రవితేజ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో మరియు భారీ యాక్షన్ థ్రిల్లర్ గా ప్లాన్ చేస్తున్నారు. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం నుంచి కొన్ని రోజుల్లోనే ఫస్ట్ సింగిల్ రెడీ అవుతుండగా ఈ చిత్రం రిలీజ్ కి కూడా ముహూర్తం ఫిక్స్ అయ్యినట్టు తెలుస్తుంది. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రాన్ని మేకర్స్ ఈ ఏడాది దీవాళీ రేస్ లో నిలపాలని చూస్తున్నారట. ఇక ఈ చిత్రంలో రవితేజ డ్యూయల్ రోల్ చేస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే పెన్ స్టూడియోస్ మరియు ఏ స్టూడియోస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## సోడాల శ్రీదేవి తల్లి కాబోతోందా..?



తెలంగాణ వరంగల్ అమ్మాయి ఆనంది తెలుగులో కంటే తమిళంలో హీరోయిన్ గా మంచి క్రేజ్ తెచ్చుకుంది. 'ఈ రోజుల్లో' చిత్రంతో తెరంగేట్రం చేసిన ఆనంది.. 'బస్ స్టాప్' 'నాయక్' వంటి చిత్రాల్లో నటించిన తర్వాత కోలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. తమిళ నాట స్టార్ స్టేటస్ అందుకుని అక్కడ వరుస సినిమాలు - వెబ్ సిరీస్ లతో బిజీగా మారిపోయింది. దీంతో మరోసారి తెలుగు దర్శకనిర్మాతల చూపు ఆనంది పై పడింది. యువ హీరో తేజ సజ్జా డెబ్యూ మూవీ 'జాంబీ రెడ్డి' సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఈ క్రమంలో లేటెస్టుగా సుధీర్ బాబు - డైరెక్టర్ కరుణ కుమార్ కాంబినేషన్ లో రూపొందిన 'శ్రీదేవి సోడా సెంటర్' సినిమాలో ఆనంది హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్ళు రాబడుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి వారు కూడా ఆనంది పెర్ఫార్మన్స్ ని మెచ్చుకున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ లో ఆమె పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. 'శ్రీదేవి సోడా సెంటర్' సినిమా ప్రమోషన్స్ లో ఆనంది కనిపించకపోవడానికి వేరే బలమైన కారణం ఉందని తెలుస్తోంది. ఆమె ఇప్పుడు గర్భవతిగా ఉండటం వల్లనే బయటకు రాలేదని టాక్ నడుస్తోంది. కోలీవుడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సోక్రటీస్ ను ప్రేమించిన ఆనంది.. పెద్దల అంగీకారంతో ఈ ఏడాది జనవరి 7న వరంగల్ లో నిరాడంబరంగా వివాహం చేసుకుంది. ఇప్పుడు ఆమె గర్భం దాల్చినట్లు.. ఆరో నెల నడుస్తుండటంతో సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని టాక్ వినిపిస్తోంది. ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989